ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శుక్రవారం 19 జూలై 2024





గుండ్లపాడులో టీడీపీ నేత చంద్రయ్యను నడిరోడ్డులో గొంతుకోసి హత్య చేస్తున్న వైసీపీ మూకలు, ఇన్‌సెట్‌లో చంద్రయ్య (ఫైల్‌ఫొటో)



రెంటాలలో దగ్ధమవుతున్న బ్రహ్మనందరెడ్డి వాహనం (ఫైల్)

కారంపూడిలో టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన వైసీపీ మూకలు (ఫైల్)

కారంపూడిలో టీడీపీ నేత కారుకు నిప్పుపెట్టిన దృశ్యం (ఫైల్‌ఫొటో)

మాచర్ల పట్టణంలో టీడీపీ కార్యాలయం వద్ద కారుకు నిప్పు పెట్టిన దృశ్యం (ఫైల్)

మాచర్ల టీడీపీ కార్యాలయానికి నిప్పుపెట్టిన దృశ్యం (ఫైల్)



జగనన్నా!... వీరికేదీ పరామర్శ..?

కొన్ని ఘటనలు ఇలా..

- వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రయ్యను అదే గ్రామానికి చెందిన వైసీపీ నేతలు పట్టపగలు అందరూ చూస్తుండగానే అత్యంత పాశవికంగా గుండెలమీద మోకాళ్లతో తొక్కిపెట్టి జై జగన్ అని అనలేదని గ్రామం నడిబొడ్డున గొంతుకోసి హత్యచేశారు. దుర్గి మండలం జంగమహేశ్వరపాడులో తెలుగుదేశం పార్టీ నాయకుడు జల్లయ్యను వైసీపీ నాయకులు పట్టపగలు గ్రామం ప్రధాన రహదారిపై దాడిచేసి హత్యచేశారు. ఈ గ్రామంలో తెలుగుదేశం సానుభూతిపరులైన 50 కుటుంబాలు గ్రామం విడిచిపెట్టి బంధువుల ఇళ్లలో తలదాచుకున్నాయి. వీరి పొలాలను బీడులుగా మార్చారు. గురజాల మండలం అంబాపురంలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త విక్రంను అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు హత్యచేశారు. గురజాల పోలీసు స్టేషన్ నుంచి ఇంటికి వెళుతుండగా గ్రామంలోనే దాడిచేసి మట్టుబెట్టారు. దాచేపల్లి మండలం పెదగార్లపాడుకు చెందిన మాజీ సర్పంచి, టీడీపీ నేత పురంశెట్టి అంకుల్ దాచేపల్లిలో హత్యకు గురయ్యారు. అదే గ్రామానికి చెందిన వైసీపీ నేత ఒకరు హత్యలో కీలకపాత్ర పోషించారు. దాచేపల్లిలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం వద్దకు రావాలని పిలిచి గొంతుకోసి హత్యచేశారు.
- నరసరావుపేటలో మసీదు స్థలం వివాదంలో టీడీపీకి చెందిన ఇబ్రహీంను జనసంచారంలోనే వైసీపీ వారు కత్తులతో దాడి చేసి హతమార్చారు. పిడుగురాళ్ల పట్టణ శివారులో తుమ్మలచెరువుకు చెందిన తెలుగుదేశం కార్యకర్త షేక్ సైదాను వైసీపీ కార్యకర్తలు కర్రలతో కొట్టి గాయపరిచారు.
- మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో తెలుగుదేశం వారిపై వైసీపీ అల్లరిమూకలు దాడులకు తెగబడ్డాయి. అప్పట్లో గ్రామాలు వదిలివెళ్లిన 50 కుటుంబాలవారు బంధువుల ఇళ్లల్లో తలదాచుకున్నారు. ఎన్నికల ముందే ఈ కుటుంబాలు పిన్నెల్లికి తిరిగి వచ్చాయి. తురక పాలెంలో టీడీపీ కార్యకర్త ఇంటికి నిప్పు పెట్టి తగలబెట్టారు. ఆ సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న నలు గురు ప్రాణాలతో బయటపడ్డారు. ఇదే గ్రామంలో టీడీపీ సానుభూతిపరులకు చెందిన నలుగురి గడ్డివాములు తగలబెట్టారు. కొత్తగణేశునిపాడులో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ వారు దాడి చేసి కొట్టారు. ఇలా అనేక సంఘటనలు జరిగాయి. వైసీపీలోకి వస్తే సరే.. లేదంటే అంతే.. ఆధిపత్యం కోసం ప్రత్యర్థులపై దాడులు.. హత్యలు సాగించారు. పల్నాడులో పట్టపగలే హత్యలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఐదేళ్లు వరసగా ఘటనలు చోటుచేసుకుంటు న్నాయి. ఆర్థిక, రాజకీయపరమైన కారణాలతోపాటు ఆధిపత్యం కోసం హత్యలు, దాడులు సాగించిన వైసీపీ అరాచకాలను జిల్లా వాసులు ఇంకా మరిచిపోలేదు.

- వినుకొండకు వస్తున్నావ్... అండగా ఉంటానంటున్నావ్
- ఎన్నాళ్లకు జనంలోకొస్తున్నావ్!... చాలా సంతోషం...
- మరి వైసీపీ దాడి చేసిన వారినీ పరామర్శిస్తే బాగుండేదికదన్నా!
- ఎన్నికల ముందూ, తర్వాతా మీ వారు బరితెగించారు
- వారికీ సూక్తులు చెబితే బాగుండేదికదన్నా
- పోలీసుల తీరుపై విమర్శలు అస్సలు బాగోదేమో!
- వారిని మీరు వాడినంత ఎవరూ వాడలేదేమో!

నరసరావుపేట, తెనాలి, జూలై 18, (ఆంధ్రజ్యోతి): నోరు మెదిపితే సీఐడీ... కాలు కదిపితే పోలీస్ కేసు... కబ్జాలపై నిలదీస్తే రౌడీ మూకలతో దాడులు... ఒకటా? రెండా ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, దాడులు, అకృత్యాలు, అరాచకాలే. ఇవన్నీ గడచిన ఐదేళ్ల మీ పాలనా కాలంలో సాగిన అధికారిక దందా. మీ దారుణాలు చూడలేక, భరించే ఓపికలేక జనం మీకు వ్యతిరేకంగా తీర్పునిచ్చినా మీ అకృత్యాలు మాత్రం ఆగలేదు. పల్నాడులో అయితే మారణహోమమే సృష్టించారు. వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో తెదేపా నాయకుడు చంద్రయ్యను అదే గ్రామానికి చెందిన వైసీపీ నేతలు పట్టపగలు అందరూ చూస్తుండగానే గ్రామ నడిబొడ్డున గొంతుకోసి హత్యచేశారు. ఇలాంటి సంఘటనలు పల్నాడు జిల్లాలో కోకొల్లలు, అంతేనా ప్రశాంతంగా ఉండే డెల్టా విషయానికి వస్తే.. 'ఇక సెలవు' అని పోస్ట్ పెట్టినందుకు ఓ నాయీబ్రాహ్మణుడి దుకాణాన్నే తగలెట్టేశారు. జనసేన జెండా పెట్టినందుకు ఇంటిపై దాడిచేసి విచక్షణా రహితంగా కొట్టారు. ఇట్లా చెబుతూపోతే మీ మూకలు చేసిన దారుణాలు ఎన్నో! మీరు అధికారంలో ఉండగా అన్యాయం జరిగిందని కన్నీరు పెట్టుకున్నా కరగని మనసు ఇప్పుడు చలించిందా? మీలో మానవత్వం ఇన్నాళ్లకు నిద్రలేచిందా! నిజంగా జనం, కార్యకర్తలకోసమే వస్తున్నారా? లేక ఇదీ రాజకీయమేనా? జనం కోసమే అయితే మీరు పరామర్శించాల్సిన కుటుంబాలు చాలానే ఉన్నాయి. వైసీపీ కార్యకర్తలతోపాటు, మీ పార్టీ గూండాలు చేసిన దాడుల్లో గాయపడి, ఆసుపత్రుల్లోచేరి ప్రాణాల కోసం పోరాడుతున్న టీడీపీ, జనసేన కార్యకర్తలను, వారి కుటుంబాలను కూడా పరామర్శిస్తే, వారికీ అండగా నిలిస్తే చాలా సంతోషం జగనన్నా. మీరు చెప్పాల్సిన శ్రీరంగ నీతులు, మానవత్వం తాలూకు సుభాషితాలు మీ ప్రభుత్వం పడిపోయాక కూడా ఆపకుండా దాడులకు తెగబడుతున్న మీ అనుచరులకు, కార్యకర్తల ముసుగులో వీరంగం చేస్తున్న గూండాలకు కూడా చెప్పగలిగితే రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొనే అవకాశం ఉంటుందని బాధితులు వాపోతున్నారు.

మరో చంబల్ తరహాలో పల్నాడు జిల్లా

మేం చెప్పిందే జరగాలి..అడ్డొస్తే అంతమొందిస్తాం.. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి..మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు. పల్నాడులో ఐదేళ్లు వైసీపీ నేతల బెదిరింపులివి. గ్రామాల్లోని ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలను తమవైపు రావాలని బెదిరించటం.. వినకపోతే వారిపై అక్రమ కేసులు బనాయించడం.. అప్పటికీ లొంగకపోతే దాడులు.. హత్యలు చేసే విష సంస్కృతి పల్నాడు జిల్లాలో గత ఐదేళ్లు సదరు నేతలు అమలు చేశారు. తమ ఆధిపత్యానికి అడ్డుగా ఉంటున్నారనుకున్న వారిని వైసీపీ శ్రేణులు అంతమొందించాయి. హత్యల పరంపరను కొనసాగించాయి. మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాల్లో ఈ అరాచక ధోరణి అమలు చేశారు. గ్రామాల్లో బలంగా ఉండే ప్రతిపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలు, సానుభూతిపరులే లక్ష్యంగా ఈ హత్యలన్నీ ఒక దాని తర్వాత మరొకటి ప్రణాళిక ప్రకారం సాగించారు. దాడులు, హత్యలు జరిగితే.. అవి వ్యక్తిగత, పాత కక్షలతోనే జరిగాయని.. రాజకీయాలతో సంబంధం లేదని వెనువెంటనే పోలీసు అధికారులు ప్రకటించేవారు. కనీస దర్యాప్తు కూడా లేకుండానే ఆ హత్యలు, దాడులతో వైసీపీ నేతలకు సంబంధం లేదంటూ తేల్చేసేవారు. తమ ప్రాణాలకు ముప్పు ఉందని ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు తెలియజేసినా వారి రక్షణకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గ్రామాల్లో వైసీపీని ఎదిరిస్తే ప్రాణాలకే ముప్పు ఏర్పడేది. కొందరైతే గ్రామాలు వదలి వెళ్లి బంధువుల ఇళ్లలో తలదాచుకు న్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ పరిస్థితి కొనసాగింది.

శాంతియుత డెల్టాలో దారుణాలెన్నో!

ఎన్నికలకు ముందు అధికారం, అన్నిరకాల అండదండలు ఉండటంతో చేసిన దాడులు, దారుణాలెన్నో ఉన్నాయి. నిత్యం పచ్చని పైరుగాలులతో, ప్రశాంతంగా ఉండే డెల్టా ప్రాంతం కక్షలు, కార్పణ్యాలతో రగిలిపోయింది. అప్పుడు అధికారం, పోలీస్ యంత్రాంగం పూర్తిగా సహకరించాయి కదా అనుకుంటే, అధికారంలో నుంచి దిగిపోయాక కూడా దాడులు ఆగలేదు. గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కృష్ణా డెల్టా ప్రాంతం కిందున్న నియోజకవర్గాలు తెనాలి, పొన్నూరు, మంగళగిరి, వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాల్లో జరిగిన దాడులే దీనికి ఉదాహరణ. తెనాలి నియోజకవర్గంలో ఎన్నికల తర్వాత కూటమి గెలవటంతో బాణాసంచా పేల్చుకుంటూ సంబరాలు చేసుకుంటున్న టీడీపీ కార్యకర్తలపై వైసీపీ కౌన్సిలర్, ఆయన అనుచరులు దాడిచేయటం అమానుషమే. దీనికి అప్పట్లో పోలీసులు కూడా మీ పార్టీ నాయకులకే అండగా నిలిచిన పరిస్థితి. మరో కౌన్సిలర్ టీడీపీ నాయకులపై కత్తులతో దాడిచేయించిన సంఘటనా మర్చిపోలేనిదే. తేలప్రోలులో జనసేన జెండా ఇంటిపై కట్టాడని, జెండా దిమ్మె ఏర్పాటు వివాదాన్ని పెంచి, చివరకు కత్తులతో దాడిచేసిన సంఘటన తాజాగా జరిగిందే. బాధితుడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడుకూడా. మరో వైసీపీ నాయకుడు టీడీపీ కార్యకర్తపై దాడిచేసి, తల పగులగొట్టిన సంఘటనా తాజాగానే జరిగింది. ఇతనూ ఆసుపత్రిలోనే ఉన్నాడు. బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం అద్దేపల్లిలో టీడీపీ దిమ్మెను పగులగొట్టి, తర్వాత టీడీపీ శ్రేణులపై దాడులకు దిగిన పరిస్థితి. అమృతలూరు మండలం పాంచాలవరం గ్రామంలో ఓ నాయీబ్రాహ్మణుడు ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక 'ఇక సెలవు జగన్' అని ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టినందుకు వైసీపీ శ్రేణులు అతని మంగలి షాప్ బడ్డీనే తగలబెట్టేశారు. అతను జీవనాధారం పోయి రోడ్డున పడిన పరిస్థితి. ఇటువంటివారిని పరామర్శిస్తే నిజంగా జనం కోసం జగన్ జనంలోకి వచ్చినట్లువుతుందని, లేకుంటే... కేవలం రాజకీయ దురుద్దేశమే అవుతుంది జగనన్నా.



వైసీపీ మూకల దాడిలో గాయపడ్డ సీఐ నారాయణ స్వామి (ఫైల్)

వైసీపీ మూకల చేతిలో హత్యకు గురైన జల్లయ్య (ఫైల్)

తీవ్ర గాయాలతో టీడీపీ ఏజెంట్ శేషగిరిరావు (ఫైల్)

వైసీపీ మూకల దాడిలో గాయపడిన శేర్రెడ్డి మంజుల (ఫైల్)

నేడు వినుకొండలో జగన్ పర్యటన

పాత కక్షలతోనే హత్య : ఎస్పీ శ్రీనివాసరావు

పాత కక్షలతో రషీద్ హత్య జరిగిందని పల్నాడు ఎస్పీ కే శ్రీనివాసరావు ప్రకటించారు. అయితే దీనిని రాజకీయం చేసి టీడీపీకి అంటగట్టేందుకే జగన్ వినుకొండ వస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రషీద్ హత్య సంఘటనపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. రషీద్ హత్యను రాజకీయ లబ్ధి కోసం వాడుకునేందుకు జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు యత్నిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ ఐదేళ్ల పాలనంతా అరాచకాలతో సాగిందని జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారు. నాడు అరాచకాలతో బరితెగించి ఎదురు ప్రశ్నించిన వారిని వైసీపీ నేతలు అడ్డుతొలగించారు. వినుకొండలో హత్యకు గురైన షేక్ రషీద్ కుటుంబాన్ని పరామర్శించడానికి వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం వస్తున్నారు. ఐదేళ్లు తన పాలనలో జిల్లా దాడులు.. హత్యలతో అట్టుడికిపోతే నోరు మెదపని జగన్‌రెడ్డి నేడు అరాచకపాలన జరుగుతుందని అయన విమర్శించడాన్ని జిల్లా వాసులు నవ్వుకుంటున్నారు. నాడు అరాచకాలు జగన్‌కు కనపడలేదా అని నిలదీస్తున్నారు.

టీడీపీ నేతల ఆస్తుల ధ్వంసం

మాచర్ల పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని అప్పటి టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి నిర్వహిస్తుండగా పిన్నెల్లి రౌడీ గ్యాంగ్ చిన కాన్వెంట్ వద్ద కవ్వింపు చర్యలకు పాల్పడి టీడీపీ నేతల కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. పోలీసులు ఆ కార్యక్రమాన్ని నిలిపివేసి బ్రహ్మానందరెడ్డిని ఊరు నుంచి బయటకు పంపేశారు. తదుపరి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డి తన రౌడీ గ్యాంగుతో పట్టణంలో టీడీపీకి చెందిన కార్లు, గృహాలు, పార్టీ కార్యాలయాలు ధ్వంసం చేసి తగులబెట్టారు. మాచర్ల పట్టణాన్ని రావణకాష్టంగా మార్చారు. దీనిపై పోలీసులు తిరిగి టీడీపీ వారిపైనే 307 కేసులు కట్టి జైలుపాలు చేశారు.

సార్వత్రిక ఎన్నికల్లో అకృత్యాలు...

సార్వత్రిక ఎన్నికల ముందు రోజు రెంటచింతలలో టీడీపీ ఏజెంట్లు సిద్దయ్య, మల్లయ్యలపై వైసీపీ రౌడీ మోర్తాల ఉమామహేశ్వరరెడ్డి దాడి చేసి తలలు పగులకొట్టారు. పోలింగ్ రోజు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రౌడీ గ్యాంగ్‌ను వేసుకొని పాలువాయి గేటులోని 202 పోలింగ్ బూత్‌లో ప్రవేశించి ఈవీఎం, వీవీ ప్యాడ్స్‌ను ధ్వంసం చేశారు. అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావును తన రౌడీ గ్యాంగ్‌తో పదునైన ఆయుధాలతో దాడి చేయించారు. ప్రశ్నించిన మరో మహిళ చెరుకూరి నాగశిరోమణిను దూషిస్తూ వేలుచూపిస్తూ మరీ బెదిరించారు. ఇదే మండలంలోని రెంటాలలో టీడీపీ ఏజెంట్ శేర్రెడ్డి మంజుల, గోపాలరెడ్డిలపై దాడి, కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డిపై కారం చల్లి దాడికి యత్నించడం, కారు ధ్వంసం చేసి తగులబెట్టారు. కేపీ గూడెంలో ఏజెంట్ రేఖ్యానాయక్‌పై దాడి చేసి ఏజెంట్లను పోలింగ్‌బూత్‌ల నుంచి బయటకు లాగేశారు. పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కండ్లకుంటలో ఏజెంట్‌గా కూర్చున్న నోముల మాణిక్యరావు కుటుంబ సభ్యులపై దాడి చేయించి వీడియో చూపించి ఏజెంట్‌ను బయటకు లాగేశారు. అలాగే మాచర్ల పట్టణంలో పీడబ్ల్యూడీ కాలనీలో తన గ్యాంగ్‌ను వెంట వేసుకొచ్చి కారుతో ఢీకొట్టి 8 మందిని తీవ్రంగా గాయపరిచారు. టీడీపీ నేత యెనుముల కేశవరెడ్డి గృహాన్ని ధ్వంసం చేశారు. పోలింగ్ మరుసటి రోజు కారంపూడిలో రౌడీ గ్యాంగును వెంటబెట్టుకొని వెళ్లి టీడీపీ కార్యాలయం, టీడీపీ సానుభూతిపరుల దుకాణాలు, కార్లు ధ్వంసం చేసి నిప్పు పెట్టారు. అడ్డుకున్న సీఐ నారాయణస్వామి తలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఇలా గత ఐదేళ్లలో వైసీపీ అరాచకాల చిట్టాకు అంతేలేదు.

భూ సేకరణ తప్పదా?

- సీడ్ యాక్సెస్ రోడ్డుకు భూములపై తర్జన భర్జనలు

విజయవాడ, జూలై 18(ఆంధ్రజ్యోతి): సీడ్ యాక్సెస్ రోడ్డుకు 2వ దశ (బ్యాలెన్స్) పనులకు భూసేకరణ దిశగానే వెళ్లాలని సీఆర్‌డీఏ మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. ఆ దిశగా వెళ్లాలన్నది అధికారికంగా సీఆర్‌డీఏ ప్రకటించలేదు. భూసేకరణ అంశంపై మరోమారు సీఆర్‌డీఏ అధికారులు పునరాలోచన చేయాలని భావిస్తున్నారు. రెండురోజుల్లో ఈ అంశంపై పూర్తి స్పష్టత వస్తుంది. ప్రభుత్వస్థాయిలో జోక్యం ఉంటే భూసమీకరణ వైపు మొగ్గుచూపే అవకాశాలున్నాయి. అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు యుద్ధప్రాతిపదికన సీడ్ యాక్సెస్ రోడ్డును పూర్తిచేయాలన్నది సీఆర్‌డీఏ ప్రధాన లక్ష్యం. సీడ్‌యాక్సెస్ రోడ్డు ప్రస్తుతం వెంకటపాలెం వరకు 18 కిలోమీటర్ల నిడివిన ఉంది. ఇక్కడినుంచి మరో 3 కిలోమీటర్ల మేర బ్యాలెన్స్ పనులు మిగిలిఉన్నాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పలువురు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీం తో ఉండవల్లి మండలం పెనుమాక నుంచి కనకదుర్గ వారధి వద్ద మణిపాల్ హాస్పిటల్ పక్కనుంచి ఎన్‌హెచ్-16కు సీడ్ యాక్సెస్ రోడ్డును అనుసంధానించటం ఆగిపోయింది. మళ్లీ ప్రభుత్వం కొలువు తీరాక.. అమరావతి రాజధాని విధ్వంసాన్ని కళ్లారా చూసిన అనుభవంతో తమకు తాముగా సహకరించేందుకు రైతులు సంసిద్ధమయ్యారు. మంత్రి నారాయణ రాజధా నిలో పర్యటించిన సందర్భంలో రైతులు తమ సమ్మతిని తెలిపారు. దీంతో సీఆర్‌డీఏ అధికారులు రైతులతో సంప్రదింపులు జరిపా రు. ఉండవల్లి మండల పరిధిలో భూములు అవసరమైన గ్రామాల్లో సమావేశాలను తలపెట్టారు. రైతుల్లో మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. తమ భూముల ధరలు ఎక్కువగా ఉన్నందున పూలింగ్ ప్యాకేజీని పెంచాలన్నది వీరి ప్రధాన డిమాండ్. దాదాపుగా 2వేల చదరపు గజాల మేర అభివృద్ధి చేసిన ప్లాట్లు కోరుతున్నారు. అందరి రైతుల్లోనూ ఇదే ప్యాకేజీ కావాలన్న డిమాండ్ రావటం లేదు. పలువురు రైతులు ఇంకా ఎక్కువ డిమాండ్ చేస్తున్నారు. రైతుల మధ్య భిన్నాభిప్రాయాలు నెలకొనటంతో ఏకాభిప్రాయానికి వచ్చేవరకు కొంత సమయం ఇవ్వాలని సీఆర్‌డీఏను రైతులు కోరారు. ఫలితంగా రైతులతో సంప్రదింపుల ప్రక్రియను తాత్కాలికంగా సీఆర్‌డీఏ అధికారులు నిలిపివేశారు. రైతులు కోరినట్టుగా గరిష్ఠ ప్యాకేజీ ఇచ్చే విషయంలో కొన్ని సమస్యలున్నాయి. ప్రస్తుతం అదనంగా పూలింగ్ కింద భూములిచ్చే పరిస్థితి దాదాపుగా లేదని తెలుస్తోంది. పూలింగ్ కింద కొత్తగా రిటర్నబుల్ ప్లాట్లను ఇవ్వటం కొంత కష్టంగానే ఉందని తెలుస్తోంది. పూలింగ్ కింద ప్యాకేజీ కల్పించాలంటే.. ఈ ప్యాకేజీ కోసం మళ్లీ భూములు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. దీనికితోడు ప్యాకేజీ ఎక్కువగా అడగటం ఇంకాస్త ఇబ్బందిగా ఉంటోంది. దీనికంటే భూసేకరణ దిశగా వెళ్లటం వల్లనే సమస్య తేలిగ్గా పరిష్కారమౌతుందన్న ఆలోచన కూడా చేస్తున్నట్టు తెలుస్తోంది. దీనికితోడు సీడ్‌యాక్సెస్ రోడ్డు (ఈ-3)తో పాటుగా ఈ-11, ఈ-13 రోడ్లను కూడా ఎన్‌హెచ్-16కు అనుసంధానించాలని సీఆర్‌డీఏ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ 2 రోడ్లను ఎన్‌హెచ్-16కు అనుసంధానించటానికి పెద్దగా భూములు అవసరం లేదు. జాతీయ రహదారి దగ్గర అనుసంధానించేచోట కొంతమేర భూములు సేకరించాల్సి ఉంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని భూసేకరణ దిశగా వెళ్లాలని భావిస్తున్నా.. ప్రభుత్వం భూసమీకరణ దిశగానే వెళ్లమంటే మాత్రం ఆ దిశగానే సీఆర్‌డీఏ అడుగులు వేసే అవకాశం ఉంది.

తీర ప్రాంతంలో ఆక్వా పార్కు టూరిజం అభివృద్ధి

- కలెక్టర్ వెంకటమురళి

రేపల్లె, జూలై 18: తీరప్రాంతంలో టూరిజం ఆక్వాపార్కు ఏర్పా టుకు స్థల సమీకరణను పరిశీలిస్తున్నామని కలెక్టర్ వెంకటమురళి అన్నారు. నిజాంపట్నం మండలం సంజీవ్‌నగర్‌లో గురువారం కలెక్టర్ వెంకటమురళి, మత్స్యశాఖాధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రం వెనక్కివెళ్ళటం వల్ల ఈ ప్రాంతాల్లో 300 ఎకరాల భూమి లభించటం, ఆ భూమిని అభివృద్ధి కోసం కేటాయించటం జరిగిందన్నారు. 50 ఎకరాలు టూరిజం కోసం, 192 ఎకరాలు ఆక్వాపార్కుకు, అటవీశాఖకు 50 ఎకరాలు కేటాయిస్తామన్నారు. సముద్రతీర ప్రాంతంలో టూరిజం అభివృద్ధి చేస్తే వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎప్పటినుంచో వనామి పంట వేస్తున్నారని, ఆ పంటవల్ల ఆక్వా రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ కారణంగా దూర ప్రాంతాల నుంచి వేరే సీడ్‌ను రైతులు తెప్పించుకుని ఆక్వా పంట వేయటం, దానిలో నష్టాలు చవిచూడటం జరుగుతుందన్నారు. ఆక్వా రైతుల కష్టాలను తొలగించేందుకే ఆక్వాపార్కును ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయని, స్థలసమీకరణ పూర్తైతే ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామన్నారు. పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు అన్ని ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సముద్రం వెంట పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. వీటికి కావాల్సిన స్థలాన్ని తక్షణమే సేకరించేలా రెవెన్యూ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో హేలా షారోన్, మత్స్యశాఖ జేడీ సురేష్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ శిల్ప, అనగాని శివప్రసాద్, పంతాని మురళిధరరావు, నర్రా సుబ్బయ్య, తాతా ఏడుకొండలు, బొమ్మిడి రామకృష్ణ పాల్గొన్నారు.

నిజాంపట్నం మండలంలో కలెక్టర్ వెంకటమురళికి స్థలాన్ని చూపెడుతున్న మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్



జవహర్ నవోదయ విద్యాలయాల్లో
ఆరోతరగతి ప్రవేశాలు



నవోదయ విద్యాలయ సమితి(ఎన్‌వీఎస్)- దేశ వ్యాప్తంగా ఉన్న జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 'జవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్(జేఎన్‌వీఎస్‌టీ) 2025' ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ఇవి కో-ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ స్కూళ్లు. బాల బాలికలకు విడివిడిగా హాస్టల్స్ ఉంటాయి. భోజన, వసతి సౌకర్యాలతోపాటు పన్నెండో తరగతి వరకు బోధన ఉచితం. యూనిఫాం, పాఠ్య పుస్తకాలు కూడా ఇస్తారు.

అర్హత: ప్రస్తుతం ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో అయిదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్ఐఓఎస్ నుంచి 2024 సెప్టెంబరు 15 నాటికి 'బి' సర్టిఫికెట్ కాంపిటెన్సీ కోర్సు పూర్తిచేసేవారు కూడా అర్హులే. విద్యార్థులు 2013 మే 1 నుంచి 2015 జూలై 31 మధ్య జన్మించి ఉండాలి.

జేఎన్‌వీ సెలెక్షన్ టెస్ట్: దీనిని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. పరీక్ష సమయం 2 గంటలు. మొత్తం మార్కులు 100. ఈ పరీక్షలో మూడు సెక్షన్లు ఉంటాయి. వీటిలో మొత్తం 80 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌లో 40 ప్రశ్నలు అడుగుతారు. దీనికి 50 మార్కులు కేటాయించారు. అర్థమెటిక్ టెస్ట్, లాంగ్వేజ్ టెస్ట్‌ల్లో ఒక్కోదానిలో 20 ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో దానికి 25 మార్కులు ఉంటాయి. నెగెటివ్ మార్కులు లేవు. మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌కు గంట; మిగిలినవాటికి ఒక్కోదానికి అర్థ గంట పరీక్ష సమయం ఇస్తారు. విద్యార్థులు బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో ఓఎంఆర్ పత్రం మీద సమాధానాలు గుర్తించాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈ పరీక్షని తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, ఉర్దూ, ఒరియా, కన్నడ మాధ్యమాల్లో నిర్వహిస్తారు. పరీక్ష సిలబస్ కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 16
- **జేఎన్‌వీ సెలెక్షన్ టెస్ట్ తేదీలు:** 2025 జనవరి 18, ఏప్రిల్ 12
- **వెబ్‌సైట్:** www.navodaya.gov.in

దిక్సూచి
DIKSUCHI


సీఈసీఆర్ఐలో బీటెక్

కరైకుడి(తమిళనాడు)లోని సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీఎస్ఐఆర్-సీఈసీఆర్ఐ)-బీటెక్ (కెమికల్ అండ్ ఎలక్ట్రోకెమికల్ ఇంజనీరింగ్) ప్రోగ్రామ్‌లో అదర్ స్టేట్ కోటా సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. జేఈఈ మెయిన్ 2024 ఆలిండియా ర్యాంక్ ఆధారంగా ఆన్‌లైన్ కౌన్సెలింగ్ నిర్వహించి అర్హులకు అడ్మిషన్స్ ఇస్తారు.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 6
- **ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌కు ఎంపికైన అభ్యర్థుల షార్ట్‌లిస్ట్ విడుదల:** ఆగస్టు 9
- **ఆన్‌లైన్ కౌన్సెలింగ్:** ఆగస్టు 21
- **ఫలితాలు విడుదల:** ఆగస్టు 23
- **వెబ్‌సైట్:** cecri.res.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/NKB5u7vలో చదవండి.

ఐఐఎఫ్‌టీలో ఆన్‌లైన్ పీజీ డిప్లొమా



ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ)- ఎగ్జిక్యూటివ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్(ఈపీజీడీఎం) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది 15 నెలల వ్యవధి గల వీకెండ్ ప్రోగ్రామ్. ఇందులో మూడు సెమిస్టర్లు ఉంటాయి. మొదటి రెండు సెమిస్టర్లు పూర్తయిన తరవాత ప్రోగ్రామ్‌లో బ్రేక్ తీసుకోవచ్చు. గరిష్ఠంగా మూడేళ్లలో ప్రోగ్రామ్‌ను పూర్తిచేయాల్సి ఉంటుంది. ఈ ప్రోగ్రామ్‌ని వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ప్రత్యేకించారు. దీనిని ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. వారాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఆరు వరకు సెషన్స్ ఉంటాయి. ప్రోగ్రామ్‌లో భాగంగా పోర్ట్ విజిట్, ఇండస్ట్రీ విజిట్, రీసెర్చ్ ప్రాజెక్ట్, అసైన్‌మెంట్స్ ఉంటాయి. సెలెక్షన్ కమిటీ నిర్ణయం మేరకు అకడమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం అయిదేళ్ల ప్రొఫెషనల్ అనుభవం ఉండాలి.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** జూలై 31
- **వెబ్‌సైట్:** www.iift.ac.in

మ్యాట్ నోటిఫికేషన్

ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఏఐఎంఏ)-మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) 2024 ఆగస్టు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ఎగ్జామ్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా దేశంలోని ప్రముఖ బిజినెస్ స్కూళ్లు అందిస్తున్న మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఏదేని డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ప్రస్తుతం చివరి సంవత్సరం చదువుతున్నవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.

మ్యాట్ వివరాలు: దీనిని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ఇందులో అయిదు సెక్షన్‌లు ఉంటాయి. సెక్షన్‌కు 30 ప్రశ్నలు చొప్పున మొత్తం 150 ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం రెండు గంటలు.

ఐబీటీ షెడ్యూల్: ఆగస్టు 14న ఎగ్జామ్ రాయాలనుకొనేవారు ఆగస్టు 9లోపు, ఆగస్టు 23న పరీక్ష రాయాలంటే ఆగస్టు 18లోపు దరఖాస్తు చేసుకోవాలి.

సీబీటీ షెడ్యూల్: చివరి తేదీ: ఆగస్టు 11
- **సీబీటీ టెస్ట్ తేదీ:** ఆగస్టు 18

పీబీటీ షెడ్యూల్: చివరి తేదీ: ఆగస్టు 18
- **పీబీటీ టెస్ట్ తేదీ:** ఆగస్టు 25
- **వెబ్‌సైట్:** mat.aima.in

పంచకర్మ టెక్నీషియన్ కోర్సు

భారత ఆయుష్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్(సీసీఆర్ఏఎస్)- పంచకర్మ టెక్నీషియన్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ రెగ్యులర్ నాన్ రెసిడెన్షియల్ కోర్సు.

అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రెయినింగ్ పూర్తయ్యేనాటికి అభ్యర్థులకు 18 ఏళ్లు నిండాలి.

- **రిజిస్టర్డ్/స్పీడ్ పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ:** జూలై 31
- **ప్రోగ్రామ్ ప్రారంభం:** అక్టోబరు 1 నుంచి
- **వెబ్‌సైట్:** www.ccras.nic.in

మరో రికార్డును సాధించిన కల్కి



విడుదలైన మొదటి రోజు నుంచే హిట్ టాక్ తెచ్చుకుని వరుస రికార్డులు సృష్టిస్తోంది 'కల్కి 2898 ఏ.డీ' సినిమా. ఇటీవలే రూ.1000 కోట్లు సాధించిన ఏడవ ఇండియన్ సినిమాగా.. రెండవ ప్రభాస్ సినిమాగా నిలిచింది. ఈ రికార్డుల వేటలో భాగంగా ఈ సినిమా మరో అరుదైన ఘనతను సాధించింది. టికెట్ బుక్కింగ్స్ అప్లికేషన్ 'బుక్ మై షో'లో అత్యధిక టికెట్స్ బుక్ అయిన సినిమాగా ఖ్యాతి గడించింది. 12.15 మిలియన్స్ (దాదాపు రూ.1 కోటి 25 లక్షలు) టికెట్స్ బుక్ అయిన ఈ సినిమా అంతకుముందు 'జవాన్' సినిమా పేరిట ఉన్న రికార్డును తిరగరాసింది. 'జవాన్' 12.01 (దాదాపు రూ.1 కోటి 20 లక్షలు) మిలియన్స్ టికెట్ బుకింగ్స్‌తో ప్రస్తుతం రెండో స్థానంలో ఉంది. కాగా, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్ ఇండియన్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్‌లో ప్రభాస్ 'భైరవ' పాత్రలో.. అమితాబ్ బచ్చన్ పురాణ యోధుడు 'అశ్వత్థామ'గా..కమల్ హాసన్, దీపికా పదుకొనే, రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్రల్లో అలరించారు. ఈ సినిమాకు కొనసాగింపుగా పార్ట్-2 తెరకెక్కనుందని చిత్ర బృందం ప్రకటించిన సంగతి తెలిసిందే.



తమిళ చిత్రకథానాయకుడు విజయ్ నటిస్తున్న తాజా చిత్రం 'ది గోట్' (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్) మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలయ్యాయి. సినిమాలోని రెండో పాట 'నిన్ను కన్న కనులే'ను గురువారం విడుదల చేశారు. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ ఫ్యామిలీ సాంగ్‌ను యువన్ శంకర్‌రాజా, ఎస్పీ చరణ్, చిత్ర పాడారు. విజయ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, జయరామ్, స్నేహ, లైలా, మీనాక్షి చౌదరి తదితరులు ఇతర ముఖ్య తారాగణం. కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్.గణేశ్, ఎస్.సురేశ్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. వెంకట్ ప్రభు దర్శకుడు.



ఘట్టమనేని వంశం నుంచి
మరో హీరో

హీరో కృష్ణ మనవడు, నటుడు, నిర్మాత రమేశ్‌బాబు తనయుడు జయకృష్ణ హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా గురువారం పద్మాలయా సంస్థ కార్యాలయంలో అభిమానుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో జయకృష్ణ కేక్ కట్ చేశారు. దివంగత రమేశ్‌బాబు సతీమణి, జయకృష్ణ తల్లి మృదుల ఈ సందర్భంగా మాట్లాడుతూ 'బాబు కోసం కొన్ని కథలు విన్నాం. అందరం కలసి ఓ కథను ఎంపిక చేస్తాం. మంచి బేనర్ ద్వారా చక్కని సినిమాతో జయకృష్ణ త్వరలోనే మీ ముందుకు వస్తాడు' అని చెప్పారు. అభిమానులందరికీ జయకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న
జాన్వీ కపూర్



బాలీవుడ్ నటి జాన్వీకపూర్ ఇటీవలే 'మిస్టర్ అండ్ మిసెస్ మహీ' చిత్రంతో ప్రేక్షకులను అలరించారు. ఓ పక్క వరుస బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తూనే.. టాలీవుడ్‌లోనూ ఎన్టీఆర్, రామ్‌చరణ్, నాని సినిమాల్లో కథానాయిక పాత్రను పోషిస్తున్నారీ బ్యూటీ. తాజాగా, ఆమె అనారోగ్యానికి గురయ్యారు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల తీవ్ర అనారోగ్యానికి గురైన ఆమెను ముంబైలోని హాస్పిటల్‌లో చేర్చారు. జాన్వీ ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారని.. తన కూతురి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు ఆమె తండ్రి బోనీ కపూర్ వెల్లడించారు. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడ్డాక ఆమెను హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చేస్తారని ఆయన చెప్పారు. ప్రస్తుతం జాన్వీ కపూర్ 'ఉలఝ్' అనే చిత్రంలో నటించారు. ఇందులో ఆమె పోషించే పాత్ర పేరు సుహాన భాటియా. దేశంలో అతి పిన్న వయసులోనే డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఎదిగిన సుహాన భాటియా విజయ ప్రస్థానమే ఈ సినిమా కథాంశం. సినిమా ఆగస్టు 2న విడుదలవుతోంది.

దీపావళికి రాకీ రాక



విష్వక్‌సేన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మెకానిక్ రాకీ'. కామెడీ, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంతో రవితేజ ముళ్లపూడి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో విష్వక్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రం విడుదల తేదీని మేకర్స్ ఖరారు చేశారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న 'మెకానిక్ రాకీ' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో విష్వక్‌సేన్ గన్, రెంచ్ పట్టుకొని గంభీరమైన లుక్‌లో కనిపించారు. వైవా హర్ష, హర్షవర్ధన్ కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: సత్యం రాజేశ్, విద్యాసాగర్ జె, సినిమాటోగ్రఫీ: మనోజ్ కటసాని, ఎడిటర్: అన్వర్ అలీ

వారం రోజుల ముందుగానే..



రక్షిత్ అట్లూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'ఆపరేషన్ రావణ్'. న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట్ సత్య రూపొందించారు. తెలుగు, తమిళ భాషల్లో తయారైన ఈ సినిమాలో సంగీర్తన కథానాయిక. ముందు అనుకున్నట్లు కాకుండా వారం రోజుల ముందుగానే అంటే ఈ నెల 26న సినిమాను విడుదల చేస్తున్నట్లు చిత్ర నిర్మాత ధ్యాన్ అట్లూరి చెప్పారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందని ఆయన తెలిపారు. రాధిక శరత్‌కుమార్ ఓ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో చరణ్‌రాజ్, విద్యాసాగర్, రాకెట్ రాఘవ, రఘు కుంచె ఇతర ముఖ్య తారాగణం.

కశ్మీర్ నేపథ్యంలో...



శివ కార్తికేయన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'అమరన్'. కమల్‌హాసన్ తన సొంత బేనర్ రాజ్‌కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్‌పై సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్‌తో కలసి నిర్మిస్తున్నారు. సాయిపల్లవి కథానాయిక. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం విడుదల తేదీ ఖరారైంది. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న 'అమరన్' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ బుధవారం ప్రకటించారు. ప్రముఖ జర్నలిస్ట్, రచయిత శివ్ అరూర్ రచించిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' పుస్తకంలోని 'మేజర్ వరదరాజన్' జీవిత గాథ ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. కశ్మీర్ నేపథ్యంలో యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో సరికొత్త పాత్రలో శివకార్తికేయన్ కనిపించనున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: సీహెచ్ సాయి.

ట్రోలర్స్‌పై డీజీపీకి
'మా' ఫిర్యాదు

సోషల్ మీడియా వేదికల ద్వారా సినిమా తారలపై జరుగుతున్న ట్రోలింగ్‌పై 'మా' (మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్) చర్యలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో భాగంగా 'మా' సభ్యులైన శివ బాలాజీ, రాజీవ్ కనకాల, శివకృష్ణ తెలంగాణ డీజీపీ జితేందర్‌ను కలసి వినతి పత్రం అందించారు. అందులో ఈ ట్రోలింగ్స్‌కు పాల్పడుతున్న 250 యూట్యూబ్ చానళ్లపై చర్యలు తీసుకోవాలని 'మా' సభ్యులు డీజీపీని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన డీజీపీ.. సైబర్ సెక్యూరిటీ సహకారంతో ఈ అంశంపై చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని.. అందులో ఇటువంటి ట్రోలర్స్‌పై నిఘా పెడతామని 'మా' సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 'మా' సభ్యులు మాట్లాడుతూ "ఈ ట్రోలింగ్స్ హద్దులు దాటిపోయాయి. వీటి వల్ల చాలా మంది నటీనటులు ఇబ్బంది పడుతున్నారు. 24 గంటల్లోపు ఓ ప్రత్యేక కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి ట్రోలింగ్ చేసే చానళ్లను గుర్తిస్తాం" అని చెప్పారు.

హతుడు, నిందితుడు వైసీపీ వర్గీయులే..

● ఇద్దరూ వైసీపీ నేత పీఎస్ ఖాన్ అనుచరులు
● ఇది వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్య..
● ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ, జూలై 18: వినుకొండ పట్టణంలో బుధవారంరాత్రి జరిగిన హత్యలో హతుడు, నిందితుడు వైసీప వర్గీయులేనని, గతంలో వినుకొండ పట్టణ వైసీపీనేత పీఎస్ ఖాన్‌కు వారిద్దరూ ముఖ్య అనుచరులేనని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం ఆయన టెలీకాన్ఫరెన్స్‌లో విలేకర్లతో మాట్లాడుతూ.. ఇలాంటి దారుణమైన ఘటనలు జరగడం ఎంతో బాధాకరమని, తనను ఎంతో కలచివేసిందని దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. ఈ హత్య ఇద్దరు వ్యక్తులకు, రెండు కుటుంబాలకు సంబంధించిందని, టీడీపీకి దీనితో ఎటువంటి సంబంధం లేదన్నారు. రషీద్‌కు గతంలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పీఎస్ ఖాన్‌లు అండగా ఉండి నిందితుడు జిలానీ ఇంటి పైకి గతేడాది దాడికి పంపించారని, ఆ సమయంలో జిలానీ ఇంట్లో లేకపోవడంతో అతని అన్న జానీ, ఇంట్లోని చిన్నారిపై దాడికి పాల్పడి వారిద్దరినీ గాయపరిచారని, ఇంటి బయట ఉన్న బుల్లెట్ వాహనాన్ని తగులబెట్టించారని ఆరోపించారు. అప్పుడే చట్టప్రకారం రషీద్‌పై చర్యలు తీసుకొనుంటే ఇప్పుడు అతడు మరణించేవాడు కాదన్నారు. బొల్లా, పీఎస్ ఖాన్ రషీద్‌కు అండగా ఉండడం, జిలానీపై 307 సెక్షన్ క్రింద మర్డర్ కేసు పెట్టించడంతో అప్పటి నుండి జిలానీ వీళ్ళపై వ్యక్తిగత ద్వేషాన్ని పెంచుకొన్నాడన్నారు. గతంలో బొల్లా, పీఎస్ ఖాన్ చేసిన పని ఒకవ్యక్తి మరణానికి, మరోవ్యక్తి జైలుకి వెళ్ళడానికి కారణమయ్యాయన్నారు. జిలానీ రషీద్‌పై వ్యక్తిగత ద్వేషాన్ని పెంచుకోవడం వల్లే హత్య చేయడం జరిగిందన్నారు. దర్యాప్తు చేయించి దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షిస్తామని, రషీద్ కుటుంబాన్ని ఆదుకొంటామన్నారు. విషయంపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో మాట్లాడామని, దోషులను కఠినంగా శిక్షించాలని తెలియజేశామన్నారు.

ప్రజల భూములు దోచేశారు..

● 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలకు పాల్పడ్డ వైసీపీ నేతలు
● వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూలై 18: గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో 1.75 లక్షల ఎకరాలకు పైగా భూములను ఆక్రమించుకొని రాష్ట్రంలో దోపిడీ కోరు పాలనను సాగించారని, జీవీ ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ వైసీపీపాలనలో పట్టపగ్గాలు లేకుండా సాగిన అవినీతి, అక్రమాలను ఆధారాలతో సహా బయట పెట్టేందుకే సీఎం చంద్రబాబు శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నారని, వాటితో వైసీపీలోని అనకొండలు, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి నిజస్వరూపం ప్రజలకు తెలుస్తుందన్నారు. వైసీపీ నేతలు ప్రతిష్టాత్మకంగా చెప్పుకొన్న పేదలకు సెంటు ఇళ్ళ స్థలాల్లో 10 వేల ఎకరాలు అక్రమాలు జరిగాయంటే వైసీపీ పాలన ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. గత ఐదేళ్ళలో వైసీపీ నేతలు సాగించిన భూ ఆక్రమణల విలువ 35,576 కోట్లు పైమాటేనని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో అడ్డగోలుగా భూదోపిడీకి తెగబడొచ్చని భావించిన వైసీపీ నేతల కుట్రలకు పాల్పడ్డారన్నారు. ఇవేకాక ఇసుక దందాలతో రూ.9750 కోట్లు దోచుకొన్నారన్నారు. సీఎం చంద్రబాబు తీసుకురానున్న యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టంతో కబ్జాకోరుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తడం ఖాయమన్నారు. త్వరలో మరికొన్ని శ్వేతపత్రాలతో వైసీపీ దోపిడీని ఆధారాలతో ప్రజల ముందు పెడతామని ఎమ్మెల్యే జీవీ తెలిపారు.

వామ్మో... జిల్లా పరిషత్ !



జడ్పీ కార్యాలయం పెచ్చులూడి పడుతున్న దృశ్యాలు

● విధులకు రావాలంటే బెంబేలెత్తుతున్న ఉద్యోగులు
● పూర్తిగా శిథిలావస్థకు చేరిన 60 సంవత్సరాల భవనం
● వర్షం కురిస్తే చాలు.. పెచ్చులూడిపడుతున్న పైకప్పు
● చైర్‌పర్సన్ 30 సార్లు వెళ్లినా కనికరించని పాత సీఎం
● కూటమి రాకతో ఉద్యోగుల్లో చిగురిస్తున్న ఆశలు

గుంటూరు సిటీ, జూలై 18 : ప్రస్తుతం ఉన్న జిల్లా పరిషత్ భవనాన్ని 1964లో నిర్మించారు. అప్పటి నుంచి కనీస మరమ్మతులు కూడా చేయలేదు. ఇప్పుడు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. వర్షానికి పైకప్పు పెచ్చులూడి పడుతుంది. పెచ్చులూడి పడటం వలన ఈ మధ్య కాలంలో కొందరు ఉద్యోగులు గాయపడ్డారు. అందువల్ల వర్షాకాలం వచ్చిందంటే అక్కడి ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెతున్నాయి. విధులకు హాజరు కావటానికి బెంబేలెత్తుతున్నారు. సమస్యను జడ్పీ ఛైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 30 సార్లు అప్పటి ముఖ్యమంత్రిని కలిసి జిల్లా పరిషత్ కార్యాలయం నిర్మాణానికి రూ.11 కోట్ల రూపాయలు కేటాయించాలని విన్నవించారు. అప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తానని చెప్పిన నాటి ముఖ్యమంత్రి మాట తప్పారు..మడమ తిప్పారు.కూటమి ప్రభుత్వం రాకతో కనీసం ఇప్పుడైనా కొత్త భవనం నిర్మాణం జరుగుతుందన్న ఆశలు ఉద్యోగుల్లో చిగురిస్తున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి జడ్పీ ఛైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా ఈ సమస్యను తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. వచ్చే జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఈ అంశం ప్రధానంగా చర్చకు రానుంది.

అన్ని ఛాంబర్లు అంతే...

జడ్పీలో కీలకమైన ఛైర్మన్, సీఈఓ, డిప్యూటీ సీఈఓలకు ఛాంబర్లు ఉన్నాయి. అవీ పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. కమాండ్ కంట్రోల్ రూమ్, ఏసీ, నాన్‌ఏసీ సమావేశ మందిరాలు, అన్ని సెక్షన్ల గదులు పెచ్చులూడి పడుతున్నాయి. ఆదాయం తీసుకువచ్చే ఏసీ సమావేశ మందిరంలో వర్షంవస్తే నీళ్ళు ధారగా పడుతున్నాయి. పైన స్లాబు పూర్తిగా పాడుకావటం వలన నీరు లోపలికి ప్రవేశించి ఇనుము పూర్తిగా తుప్పు పట్టిందని అధికారులు చెబుతున్నారు. దానివల్ల పైకప్పు ఎప్పుడైనా కూలిపడే అవకాశం ఉందని అంటున్నారు. జిల్లా పరిషత్ నూతన భవనం నిర్మాణం కోసం రూ.11 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు జడ్పీ ఛైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా చెబుతున్నారు. త్వరలో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి ఈ విషయం పై చర్చిస్తామని చెప్పారు.



ప్రమాదభరితంగా దర్శనమిస్తున్న భవనాలు

ప్రజాదర్బార్‌లో ప్రజలకు లోకేశ్ భరోసా

● సమస్యల పరిష్కారానికి యువనేత చొరవ
● 18వ రోజు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు



మంత్రి నారా లోకేశ్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఓ యూనియన్ నేతలు

తాడేపల్లి, జూలై 18: కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ భరోసా ఇస్తున్నారు. సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఉండవల్లిలోని నివాసంలో 18వ రోజు గురువారం ప్రజాదర్బార్‌లో విన్నపాలు స్వీకరించిన లోకేశ్ ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

నందిగం సురేశ్ టిప్పర్ లారీ నా మనవడిని బలితీసుకుంది

మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు చెందిన టిప్పర్ లారీ ఢీకొని నాలుగేళ్ల తన మనవడు దుర్మరణం పాలయ్యాడని తగిన న్యాయం చేయాలని మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లికి చెందిన తాళ్ళ నాగరాజు మంత్రి నారా లోకేశ్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను విన్న లోకేశ్ పరిశీలించి తగిన న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు.

నివాస స్థలాన్ని విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మంగళగిరి నియోజక వర్గం ఉండవల్లికి చెందిన భవనాశి రాజరాజేశ్వరి లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. దుగ్గిరాల మండలం శృంగారపురంలో మట్టి రోడ్ల కారణంగా ఇబ్బందులు పడుతున్నామని సీసీ రోడ్లు నిర్మించాలని గ్రామ సర్పంచ్ యలవర్తి అంకమయ్య కోరారు. పుట్టకతోనే రెండు కిడ్నీలు పాడైపోయిన తమ కుమారుడికి వైద్య సాయం అందించి ఆదుకోవాలని మంగళగిరి పట్టణానికి చెందిన తాళ్లూరి శిరీష విజ్ఞప్తి చేశారు. తన 8 నెలల కుమారుడికి వైద్య సాయం చేయాలని తాడేపల్లికి చెందిన పఠాన్ అల్లాబి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.



దివ్యాంగుడి అర్జీని పరిశీలిస్తున్న మంత్రి నారా లోకేశ్



ఇసుక కోసం వచ్చిన వారితో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

● డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్

కొల్లిపర, జూలై 18 : ఉచిత ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ యడ్లపల్లి హరిహరనాథ్ అన్నారు. మండల పరిధిలోని మున్నంగి ఇసుక లోడింగ్ స్టాక్ పాయింట్‌లో అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలు రావటంతో గురువారం ఆయన తనిఖీ నిర్వహించారు. స్టాక్ పాయింట్‌లో ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పరిశీలించారు. ఇసుక లోడింగ్ పాయింట్లలో ఉన్న సిబ్బంది పని తీరు గురించి ఇసుక కోసం వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. రోజుకు 400 రసీదులు మాత్రమే వాహనదారులకు ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా హరిహరనాథ్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ చెల్లింపులతో టన్ను ఇసుకకు రూ.250లు చెల్లించాల్సి ఉంటుందని ఎవరికి అదనంగా డబ్బులు ఇవ్వాల్సినవసరం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఇసుక లోడింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణుప్రసాద్, డీఆర్‌డీఏ ఏపీఎం ప్రియదర్శిని, స్త్రీనిధి ఏజీఎం చెన్నకేశవులు, ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ ఇన్‌చార్జి వీసీగా
ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు



ఏఎన్‌యూ ఇన్‌చార్జి వీసీ ఆచార్య గంగాధర్ రావు

పెదకాకాని, జూలై 18 : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కంచర్ల గంగాధరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సౌరబ్‌గౌర్ జీవో ఆర్.టీ.నెంబర్ 122 విడుదల చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ప్రొఫెసర్ గంగాధరరావు ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్‌గా విధులు నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్‌లు స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా చేసిన నేపథ్యంలో ప్రభుత్వం వారి స్థానాల్లో తాత్కాలికంగా పలువురు సీనియర్ ప్రొఫెసర్లను ఇన్‌చార్జి వీసీలుగా నియమించింది. ఈక్రమంలో ఏఎన్‌యూలో సీనియర్ ప్రొఫెసర్ గంగాధరరావు ఇన్‌చార్జి వీసీగా నియమితులయ్యారు. ప్రొఫెసర్ గంగాధరరావు 1990 నవంబర్ 9న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తిని చేపట్టారు. ఇప్పటికే ఆయన వద్ద నుంచి 10 మంది పరిశోధన డిగ్రీలను పొందగా, మరో 12 మంది పీహెచ్‌డీలు చేస్తున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా విభిన్న పదోన్నతులు పొందిన ఆయన విభాగాధిపతిగాను, బీవోఎస్ ఛైర్మన్, డీన్ గాను విధులు నిర్వహించారు. అలాగే విశ్వవి ద్యాలయంలోని కంప్యూటర్ సెంటర్ విభాగానికి డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూనే బోధన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

గోవా మద్యం పట్టివేత

ఈపూరు, జూన్ 18 : ఈపూరు సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్రిపాలెం వద్ద గురువారం గోవా మద్యం బాటిళ్ళను తీసుకువెళ్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 400 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అబ్దుల్ జలీల్ తెలిపారు. స్థానిక సెబ్ కార్యాలయంలో సీఐ మాట్లాడుతూ మర్రిబాలెం వద్ద గోవా మద్యం తీసుకువచ్చి పంపకాలు జరుగుతున్నాయనే సమాచారం రావడంతో ఎస్ఐ రేవతి సిబ్బందితో వెళ్ళి దాడులు చేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్ళ విలువ రూ1.60 లక్షలు ఉంటుందన్నారు.

గుర్తు తెలియని మృత దేహం లభ్యం



పంట కాలువలో పడివున్న వ్యక్తి మృతదేహం

వినుకొండటౌన్, జూలై 18: మండలంలోని గోనుగుంట్ల వారిపాలెం గ్రామ సమీపంలోని పంట కాలువలో గురువారం గుర్తుతెలియనివ్యక్తి మృతదేహాన్ని గ్రామస్థులు గుర్తించారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. మృతుడు సుమారు ఆరు అడుగులు ఉండి, ఒంటి పై తెల్లని బన్నీ, ఆరంజి రంగు చొక్కా, నల్లని డ్రాయర్, చుక్కల లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడు చేతిపై పీ.అంజి అనే పేరు ఉన్నట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృత దేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సాంబశివరావు తెలిపారు.

పశ్చిమడెల్టాకు 2010 క్యూసెక్కులు

దుగ్గిరాల, జూలై 18: ప్రకాశంబ్యారేజి నుంచి పశ్చిమడెల్టాకాల్వకు 2010 క్యూసెక్కుల సాగునీటిని గురువారం విడుదల చేసినట్లు నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.6 అడుగుల నీటిమట్టం ఉండగా, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి రేపల్లెకాల్వకు 316 క్యూసెక్కులు, నిజాంపట్నంకాల్వకు 75, కొమ్మమూరుకాల్వకు 1611 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో లూదియరావు అంత్యక్రియలు

● పాల్గొన్న టీడీపీ నేతలు, అధికారులు



లూదియరావు అంత్యక్రియల్లో పోలీసులు ఫైరింగ్

పిట్టలవానిపాలెం, జూలై 18: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మార్షల్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన కూచిపూడి లూదియరావు అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో గురువారం నిర్వహించారు. మండలంలోని అల్లూరు గ్రామ పంచాయతీలోని నత్తలవారిపాలెం గ్రామంలోని మృతుని స్వగృహానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ విచ్చేసి లూదియరావు భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్న వేగేశన నరేంద్రవర్మ లూదియరావు శవపేటికనుమోసారు. బాపట్ల డీఎస్పీ టీ.మురళీ కృష్ణ, బాపట్ల రూరల్ సీఐ హజరత్‌బాబు, టీడీపీ నేతలు, ప్రభుత్వ అధికారులు, బంధువులు, కుటుంబీకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబునాయుడుతో లూదియరావు (ఫైల్)



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎండీ ఫరూక్

పులివెందుల సంస్కృతికి ఆద్యుడు జగన్

● పర్యవసానంగానే రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు
● రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎండీ ఫరూక్

వినుకొండటౌన్ , జూలై 18: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో హింస, దోపిడీ, హత్యలకు కారణం పులివెందుల సంస్కృతి వ్యాప్తికావటమేనని, ఇందుకు ఆద్యుడు మాజీ సీఎం జగన్‌రెడ్డేనని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎండీ ఫరూక్ అన్నారు. గురువారం వినుకొండకు వచ్చిన ఆయన స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుతో మాట్లాడారు. వినుకొండకు చెందిన షేక్ రషీద్, జిలానీలు ఇద్దరూ వైసీపీ వారేనని, గతంలో ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణల్లో గత వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం, ఒక వర్గాన్ని ప్రోత్సహించడంతోనే జిలానీ చేతిలో రషీద్ హత్యకు గురయ్యాడన్నారు. ఈ హత్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని మంత్రి అన్నారు. వినుకొండలో రషీద్ హత్యకు కేవలం గత పాలకుల వైఫల్యాలే కారణమని ఆరోపించారు. కార్యక్రమంలో న్యాయవాది ఎన్ రామకోటేశ్వరరావు, షేక్ జానీ, సుభానీ పాల్గొన్నారు.

ఐదేళ్లలో 1.75 లక్షల ఎకరాల ఆక్రమణలు

● ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో అడ్డగోలు దోపిడీకి యత్నం
● ఆ చట్టం రద్దుతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు
● పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు, జూలై 18 : ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రూ 35,576 కోట్ల విలువ చేసే 1.75 లక్షల ఎకరాల భూములు ఆక్రమణలు జరిగాయని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గుంటూరులోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మట్లాడుతూ.. రాష్ట్రంలో భూదందాలు, సహజ వనరుల దోపిడీ తప్పా జరిగిన అభివృద్ధి ఏమి లేదన్నారు. జగన్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నారు. ప్రజలకు జగన్ ఆయన మంత్రివర్గం చేసిన అవినీతిని తెలపాలనే సీఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేశారన్నారు. వైసీపీ నేతలు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఎంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేత పత్రాల ద్వారా బయట పెడుతున్నామన్నారు. ఇళ్ళ పట్టాల పేరుతో పది వేల ఎకరాలు, ఇసుక దందాను రూ 9,750 కోట్లు దోచుకున్నారన్నారు. తమ భూ దోపిడీని తీవ్రతరం చేస్తూ వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ జీవో నెంబరు 512ను కూటమి ప్రభుత్వం రద్దు చేయటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారన్నారు. విశాఖ, చిత్తూరు, ఒంగోలు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లోవేల ఎకరాల భూములను ఆక్రమించుకొని కోట్లు కూడబెట్టుకున్నారని అన్నారు. వైసీపీ కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుంతో 33 సంవత్సరాల లీజుకు ఇచ్చుకొని, రూ.300 కోట్ల విలువైన భూమి కాజేశారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

కారంపూడి, జూలై 18: అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పేటసన్నిగండ్లలో బుధవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన బొరిగొర్ల నాగరాజు (41) ఐదేళ్లుగా మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగుచేశాడు. పంట సరిగా పండగా, సరైన దిగుబడి రాకపోవడంతో సుమారు రూ. 9.50 లక్షల దాకా అప్పులు పాలయ్యాడు. రాత్రి 11 గంటల సమయంలో గ్రామంలోని ఎంపీయూపీ స్కూలు వద్ద ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

35,887 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 38,465 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 35,887 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా యార్డు ఆవరణలో 19,453 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరప కాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	7500	17000	334	9000	15500
నెంబరు. 5	9000	13500	నెంబరు. 5	11500	11500
273	12500	14000	273	9000	10500
341	8000	15500	341	8500	16500
4884	--	–	4884	10500	13000
సూపర్ 10	12000	12000	సూపర్ 10	–	–
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	7500	18300	తేజ	9000	18000
బ్యాడిగి	8000	14500	బ్యాడిగి	10000	14000
దేవనూరు డీలక్స్	8500	16500	దేవనూరు డీలక్స్	9000	14000
తెల్లకాయలు	4000	12000	తెల్లకాయలు	5000	11000

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



మోటారు సైకిల్ యాత్రను ప్రారంభించి అభినందిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

అయోధ్య, కాశీ, త్రివేణి సంగమానికి మోటారు సైకిల్‌యాత్ర

● ఎన్డీయే గెలుపుతో మొక్కుతీర్చుకుంటున్న మాజీ కౌన్సిలర్ పులివాసు

బాపట్ల, జూలై 18 : కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావాలని మొక్కుకున్న మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ నాయకుడు పులివాసు గురువారం అయోధ్య, కాశీ, త్రివేణి సంగమానికి మోటారు సైకిల్‌యాత్ర చేపట్టారు. ఈ యాత్ర స్థానిక 29వ వార్డు బెస్తపాలెం శ్రీకోదండరామాలయం దగ్గర నుంచి బయలుదేరగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ జెండా ఊపి ప్రారంభించి యాత్రికులను అభినందించారు. 12 రోజులపాటు జరిగే ఈ ప్రయాణం రావటం, పోవటం మొత్తం 4 వేల కిలోమీటర్ల వరకు ఉంటుందన్నారు. ఎన్డీయే కూటమి గెలుపు కోరుతూ పులివాసు యాత్ర చేపట్టటం సంతోషదాయకమన్నారు. యాత్రికులు పులి వాసు మాట్లాడుతూ ఇప్పటి వరకు తాను 10 యాత్రలు చేశానని చెప్పారు. 2012 నుంచి 2019 వరకు వరుసగా మోటరు సైకిల్‌పై అమర్‌నాథ్ వెళ్ళి వచ్చినట్లు తెలిపారు. 2008లో ముంబైలో శాంతి యాత్రకు వెళ్ళినట్లు చెప్పారు. షిరిడి, వారణాసి, వైష్ణవిదేవి, అమర్‌నాథ్ సైకిల్ యాత్ర చేసినట్లు తెలిపారు. తనతోపాటు మంగళపూరి శ్రీనివాసరావు కూడా యాత్రకు వస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు తోట నారాయణరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, జాతీయ మత్స్యకార సంఘం ఆలిండియా సెక్రటరి జనరల్ డాక్టర్ అనంత నగేష్‌బాబు, నాయకులు ఎం.శేషుకృష్ణ, పరిశా రమేష్‌గౌడ్, గొర్ల ఏకాక్షిరి, మారం రవి, చేపల సోమయ్య, కర్పూరపు రామారావు, జిట్టా శ్రీనివాసరావు, యలవల నరేష్, ఈవోపీఆర్డీ పులి శరత్‌బాబు పాల్గొని యాత్రికులను అభినందించారు.

నల్లమడ ఆధునీకరణకు ప్రతిపాదనలు పంపారు

● డ్రైనేజి ఏఈ భరద్వాజ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బాపట్ల, జూలై 18 : నల్లమడ డ్రెయిన్ ఆధునీకరణలో భాగంగా భూసేకరణకుగాను రెవెన్యూ శాఖకు షెడ్యూల్ ప్రతిపాదనలు పంపినట్లు డ్రైనేజి ఏఈ భరద్వాజ తెలిపారు. 'నల్లమడ ఆధునీకరణ జరిగేనా' అంటూ 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనానికి స్పందించిన ఆయన ఈవిధంగా తెలియజేశారు. నల్లమడ ఆధునీకరణకు ప్రభుత్వం 2017 జనవరిలో 180.60 కోట్ల నిధులకు మొదటి దశ పరిపాలన అనుమతులు మంజూరు చేసిందన్నారు. ఇందులో 180 కోట్లు భూసేకరణకు, 60 లక్షలు సర్వే, విచారణ పనులకు కేటాయించటం జరిగిందన్నారు. దీని ప్రకారం సర్వే పనులు పూర్తి చేసి భూసేకరణకుగాను రెవెన్యూ శాఖకు షెడ్యూల్ ప్రతిపాదనలు పంపటం జరిగిందన్నారు. ఆధునీకరణకు మొత్తం 436.47 ఎకరాల భూమి అవసరమౌతుందని ఇందులో 113.58 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా 322.89 ఎకరాలు పట్టా భూమిగా ఉందన్నారు. వాగు రెండో దశ ఆధునీకరణకు రూ.300 కోట్లు అవసరమౌతుందన్నారు. ఈ రెండో దశకు పరిపాలన అనుమతులు లభించిన తర్వాత పనులు ప్రారంభించటం జరుగుతుందన్నారు.

ఘంటసాల విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలి

బాపట్లరూరల్ 18 : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలంటూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కోట వెంకటేశ్వర్లురెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేసి ఆయన మాట్లాడుతూ తొలినెల పాలనలోనే రాష్ట్ర రాజధాని అమరావతి రాష్ట్రాభివృద్ధికి తొలిఅడుగులు పడటంపై హర్షం వ్యక్తం చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ బ్రహ్మం, వైవీ నరసింహారావు, సిద్దయ్య, టివి ప్రసాద్, కె.శ్రీహరిరావు, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు రామయ్య మృతికి ఎమ్మెల్యే సంతాపం

బాపట్ల, జూలై 18 : మండలంలోని పూండ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చావలి రామయ్య మృతి చెందారు. ఆయన మృతికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సంతాపం ప్రకటించారు. గురువారం గ్రామానికి వెళ్ళి ఆయన పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇనగంటి గాంధీ, మహేంద్రనాథ్, పోతురాజు, మాణిక్యారావు, రామచంద్రరావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్‌కు అవార్డు హర్షణీయం

బాపట్ల, జూలై 18 : బాపట్ల ఎంపీగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన తెన్నేటి కృష్ణప్రసాద్‌కు హైదరాబాద్ ఐఐఎంఎ సంస్థ వారు అవార్డు అందించటం హర్షణీయమని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఛైర్మన్ పఠాన్ రాజేష్ అన్నారు. ఈ విషయమై గురువారం ఆయన మాట్లాడుతూ ఐపీఎస్ క్యాడర్‌లో రెండుసార్లు, ఎంపీగా మరోసారి ఇప్పటి వరకు మూడుసార్లు అవార్డులు అందుకోవటం సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో షేక్.సిరాజు, పఠాన్ జిలానీ, గవిని దుర్గాప్రసాద్, నక్కా ప్రకాష్, టి.రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీ రుక్మిణి సమేత శ్రీగోపాలకృష్ణ కల్యాణం

బాపట్ల, జూలై 18 : భావపురి పట్టణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిపే కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ గోపాలకృష్ణస్వామి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. రైలుపేటలోని శ్రీకృష్ణమందిరంలో శాస్త్రోక్తంగా పండితులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు, సిరిసంపదలతో ప్రజలు వర్థిల్లాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భావపురి పట్టణ పురోహిత సంఘం గౌరవాధ్యక్షుడు మేడూరి శ్రీరామమూర్తి, అధ్యక్షుడు భువనగిరి వెంకటశాస్త్రి, కార్యదర్శి వల్లూరి ప్రసాదశర్మ, కోశాధికారి భీమా సురేష్, కూచిభట్ల, శివనాగమాణిక్యం పాల్గొన్నారు.

నేడు డ్వాక్రా మహిళలకు చెక్కుల పంపిణీ

కర్లపాలెం, జూలై 18 : కర్లపాలెంలోని శ్రీవాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ చేతులమీదగా 60 డ్వాక్రా సంఘాల మహిళలకు 11 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేయనున్నామని కర్లపాలెం ఏపీఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. కర్లపాలెంలోని యూనియన్‌బ్యాంక్, చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌ల సౌజన్యంతో మహిళా సంఘాలకు జీవనోపాదుల ఆర్థిక స్వావలంబన కార్యక్రమంలో భాగంగా డ్వాకా రుణాలను అందజేస్తున్నామని వివరించారు.

అక్రమ కేసుల నుంచి విముక్తి కల్పిస్తాం : మంత్రి లోకేశ్

వేమూరు, జూలై 18 : మాజీ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున 2019 ఏప్రిల్ నెలలో జరిగిన ఎన్నికల్లో తమ గ్రామానికి చెందిన 22 మందిపై అక్రమంగా అట్రాసిటీ కేసులు బనాయించాడని, తమ గ్రామానికి వచ్చే మార్గాన్ని కూడా ధ్వంసం చేయడంతో పాటు అనేక మందిపై దాడి జరిపించారని, ఆ కేసులు విషయంలో తాము ఎంతో బాధపడాల్సి వస్తుందని బూతుమల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కన్నెగంటి సత్యనారాయణ, వరప్రసాద్, పార్టీ నాయకులు వేమూరు శేషుబాబు, కనగాల రవి, కన్నెగంటి ప్రసాద్ గురువారం మంత్రి లోకేశ్ ముందు మొరపెట్టుకున్నారు. మంత్రిని కలిసిన వారు అక్రమ కేసులపై తక్షణమే విచారణ జరిపించి వాటి నుండి విముక్తి కల్పించాలని కోరారు. ప్రధాన రహదారి నుండి తమ గ్రామానికి వెళ్ళే రెండు కిలో మీటర్ల రోడ్డును పునర్నిర్మించేందుకు నిధులు కేటాయించి సహకరించాలని విన్నవించుకున్నారు. స్పందించిన మంత్రి రోడ్డు నిర్మాణం నిమిత్తంగా నిధులు మంజూరు చేయించి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అక్రమ కేసుల విషయంలో న్యాయవాదులతో చర్చించి సహకరిస్తామని పేర్కొన్నట్లు వరప్రసాద్ వివరించారు.

ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లోని సమస్యలు తెలపాలి

● బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల రూరల్, జూలై 18 : బాపట్ల మండలంలోని ప్రజాప్రతినిధులు తమ గ్రామాలలోని సమస్యలను నేరుగా తనకు తెలపవచ్చునని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్యసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకు పరిమితం అవ్వాలని నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. మండలంలోని అన్ని స్థాయిల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాసంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రజల అభివృద్ధికి దోహదపడాలన్నారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు పలు అంశాలపై మాట్లాడారు. వివిధ శాఖల అధికారులతో మండలంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నరేంద్రవర్మ సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో తాగు, సాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా, పారిశుధ్యంపై మరింత దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని లేకుంటే తమ గమ్యస్థానాలకు వెళ్ళాలన్నారు. బాపట్ల తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో విజయశేఖర్, ఎంపీపీ హరిబాబు, వివిధశాఖల అధికారులు, పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

● మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి కేపీ బాలాజి



వన్ కె వాక్ నిర్వహిస్తున్న జిల్లా జడ్జి కేపీ బాలాజి, పోలీసు అధికారులు, న్యాయవాదులు

బాపట్ల, జూలై 18 : హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, 6వ అదనపు జిల్లా జడ్జి కేపీ బాలాజి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హెల్మెట్ వినియోగంపై గురువారం వన్ కె వాక్ నిర్వహించారు. సూర్యలంక రోడ్డు నుంచి ప్రారంభమైన వాక్ ఆంజనేయస్వామి దేవాలయం మీదగా గడియారస్తంభం రోడ్డు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరిగింది. వాక్‌ను ప్రారంభించి అక్కడ జరిగిన సమావేశంలో జడ్జి బాలాజి మాట్లాడుతూ మోటారు వాహనాల వలన జరిగే ప్రమాదాలలో దాదాపు హెల్మెట్ లేని కారణాలు వల్ల అనేక మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.రుక్మిణి, బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఆర్.సురేష్, పట్టణ సీఐ యు.శ్రీనివాసులు, ట్రాఫిక్ ఎస్సై సుధాకర్, న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

రేపల్లె, జూలై 18 : వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని సీనియర్ సివిల్‌జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు. రహదారి భద్రతలో భాగంగా పట్టణంలో ప్రయాణికుల అవగాహన కోసం గురువారం ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి, ప్రయాణికులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని తద్వారా ఉద్యోగి, వాహన కుటుంబ సభ్యులకు భద్రతనిస్తుందని అన్నారు. హెల్మెట్ ధరించని ఎడల ఎన్నో ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొందని, అలాంటి పరిస్థితికి లోనుకావద్దన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సివిల్ జడ్జి రూపశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేసన గోపాలరావు, న్యాయవాదులు ఆళ్ళ సూరిబాబు, పట్టణవాసులు చెన్ను నాగమల్లేశ్వరరావు, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు, జడ్జి రూపశ్రీ, న్యాయవాదులు

మీడియా ప్రతినిధులకు విజయసాయిరెడ్డి క్షమాపణ చెప్పాలి : కొల్లా

బాపట్ల,జూలై 18 : వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మీడియా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని సంగం డెయిరీ మాజీ ఛైర్మన్, టీడీపీ నాయకుడు కొల్లా వీరయ్యచౌదరి తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై గురువారం ఆయన మాట్లాడుతూ దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ భర్త చేసిన ఫిర్యాదు మేరకే మీడియా ప్రతినిధులు స్పందించారని దీనిపై విజయసాయిరెడ్డి నీచపదజాలంతో మాట్లాడటం అతని సంస్కారహీనతకు నిదర్శనమన్నారు. విలువలు, సంస్కారంలేని ఇలాంటి వ్యక్తులు పెద్దల సభలో ప్రవేశించే అర్హతలేదన్నారు. బేషరత్తుగా మీడియా వారికి క్షమాపణలు చెప్పి పాపప్రక్షాళన చేసుకోవాలని కొల్లా డిమాండ్ చేశారు.

క్రీడాకారులకు క్రీడా వస్తువులు అందజేసిన దాతలు

బాపట్ల రూరల్, 18 : బాపట్ల మండలం చెరువుజమ్ములపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడాకారులకు క్రీడావస్తువుల కొరకు గ్రామపెద్దలైన చెన్నుపాటి కిషోర్ 10వేల రూపాయలు, వంకాయలపాటి హరిబాబు 2వేల రూపాయలను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి కృష్ణారావుకు అందజేశారు. అదేవిధంగా ఆగస్టు 29న జరగబోవు జాతీయ క్రీడాదినోత్సవ వేడుకల బహుమతులకు వంకాయలపాటి హరిబాబు 10వేల రూపాయలను పాఠశాలకు అందించటం జరిగిందని తెలిపారు. దాతలకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి.వీరచంద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

త్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి అభినందనలు

పిట్టలవానిపాలెం, జూలై 18 : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని హర్షిత శ్రీకాకుళం త్రిపుల్ ఐటీలో సీటు సాధించటంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎం బాషా, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

జేసీబీ బోల్తాపడి డ్రైవర్‌కు గాయాలు

బాపట్ల, జూలై 18 : శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పట్టణంలోని ప్రధాన డ్రెయిన్ తవ్వకాల్లో ఎక్స్‌కవేటర్‌తో సిల్ట్ తొలగిస్తుండగా గురువారం బోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్‌కు గాయాలు కావటంతో మున్సిపల్ సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. పట్టణ శివారు మచ్చావారిపాలెం దగ్గర డ్రెయిన్‌లో ఎక్స్‌కవేటర్ దించి సిల్ట్‌తోపాటు వ్యర్థాలు తవ్వి బయట పోస్తుండగా ఎక్స్‌కవేటర్ మరమ్మతులకు గురైంది. దీంతో ఎక్స్‌కవేటర్‌ని బయటకు తీసుకొచ్చే ప్రయత్నంలో బోల్తాపడినట్లు మున్సిపల్ సిబ్బంది తెలియజేశారు. సంబంధిత కాంట్రాక్టర్ ఆసుపత్రికి వెళ్ళి డ్రైవర్‌ను పరామర్శించారు.

బాలికలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

వేమూరు, జూలై 18 : స్పర్శలోని తేడాలు కనిపెట్టలేని చిన్నారులు కామాంధులు దుర్మార్గ చర్యలకు బలవుతున్నారని, అలాంటి వారిని కాపాడాల్సిన బాధ్యత సమాజంపై ఎంతైనా ఉందని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మహిళా సంరక్షక కార్యదర్శుల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళా పోలీసులు పాఠశాల స్థాయి నుండి పిల్లలకు అర్థమయ్యే విధంగా మంచి స్పర్శచెడు స్పర్శలపై అవగహన కల్పించే విధంగా ప్రత్యే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. బాలికల ఆత్మరక్షణకు విద్యతో పాటుగా కరాటే శిక్షణ కూడా ఇప్పించే విధంగా ప్రతి పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

ఏపీయూఎస్ మండల అధ్యక్షునిగా శ్రీనివాసరావు

వేమూరు, జూలై 18 : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయుఎస్)వేమూరు మండల అధ్యక్షునిగా పెనుమర్రు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జవ్వాది శ్రీనివాసరావు ఎంపికయ్యారు. గురువారం వేమూరులో మండల స్థాయిలో కమిటీ ఎన్నికల, బాపట్ల జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీనివాస్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు వై.హరిపూర్ణప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా చావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కుక్కలను నియంత్రించాలి

రేపల్లె, జూలై 18 : పట్టణంలో ఏ రోడ్డులో చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, పిల్లలు రాకపోకలకు భయపడుతున్నారని, తక్షణమే అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. కుక్కలను నియంత్రించాలని గురువారం మున్సిపల్ అధికారులను కోరారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో విపరీతంగా కుక్కల బెడద రోజురోజుకు ఎక్కువైపోవటం ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయని, స్కూల్‌కు వెళ్ళే విద్యార్థులపై వెంటబడుతున్నాయని, గతంలో అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి కుక్కలను నియంత్రించాలని ఆయన కోరారు.

బియ్యం, కందిపప్పు పంపిణీ కౌంటర్ ప్రారంభం

భట్టిప్రోలు, జూలై 18 : ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకం ప్రత్యేక కౌంటర్‌ను నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు బట్టు మల్లికార్జునరావు గురువారం ప్రారంభించారు. పేద వర్గాలకు బియ్యం, కందిపప్పు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు పంపిణీ చేస్తున్నందున ప్రజలు సద్వినియోగపరచుకోవాలని మల్లికార్జునరావు కోరారు. ఫైన్ రకం స్టీమ్ బియ్యం రూ.49లకు, ఫైన్ రకం ముడి బియ్యం రూ.48లకు, దేశవాళీ కందిపప్పు కిలో రూ.160లకు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌డీటీ రవీంద్ర, ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



భట్టిప్రోలులో బియ్యం, కందిపప్పు కౌంటర్‌ను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకుడు మల్లికార్జునరావు

● కొల్లూరు, జూలై 18 : బియ్యం, కందిపప్పు తక్కువ ధరలకే విక్రయించేందుకు పౌరసరఫరాల అధికారులు ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. కొల్లూరులో ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు విక్రయాల ప్రత్యేక కౌంటర్‌ను గురువారం మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ ప్రారంభించారు. సివిల్ సప్లయిస్ డీటీ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో ధరల నియంత్రణ కోసం పౌరసరఫరాల శాఖ ఆదేశాలతో ఈ కౌంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివత్రివేణి, వీఆర్వో పాల్గొన్నారు.

● చెరుకుపల్లి, జూలై 18 : ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను తగ్గించేందుకు పౌరసరఫరాల శాఖా ద్వారా బియ్యం, కందిపప్పు అమ్మకపు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసిందని ఇన్‌చార్జ్ తహసీల్దార్ డి.కవిత అన్నారు. చెరుకుపల్లిలోని ఖాదర్‌ఖాన్ సెంటర్‌లో గురువారం ఆమె కౌంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మిల్లర్స్ వేరేళ్ళ కాశీ, గ్రంధి వెంకట సుబ్బారావు, మర్రివాడ శ్రీనివాసరావు, మర్చంట్ అసోసియేషన్ సభ్యులు గుగ్గిలం కృష్ణ, రమేష్, వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, నాయకులు మొహమాటం రాధాకృష్ణమూర్తి, దివి రాంబాబు, వి.శ్రీను పాల్గొన్నారు.

● అమృతలూరు, జూలై 18 : ప్రభుత్వం రాయితీపై పేదలకు అందిస్తున్న కందిపప్పు, స్టీమ్‌బియ్యం, పచ్చి బియ్యం పంపిణీ చేశారు. అమృతలూరులోని సుధా రైస్ మిల్లులో తహసీల్దార్ కవిత గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివయ్య, ఆర్ఐ ఫణీంద్ర, క్రొత్తపల్లి రవీంద్రబాబు, బొల్లు రామేశం తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టు విరిగిపడి ఇల్లు ధ్వంసం

కొల్లూరు, జూలై 18 : గాలివానకు తాడిచెట్టు విరిగిపడటంతో ఇల్లు ధ్వంసమైన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి తోడు గాలులు కూడా బలంగా వీయడంతో కొల్లూరులోని గౌడపాలెంలో పరిశా పరమేశ్వరరావు రేకుల ఇంటిపై తాడిచెట్టు విరిగి పడింది. ఆ ధాటికి పైకప్పు సిమెంట్ రేకులు ధ్వంసమై ఇంటిలోని వస్తువులు కూడా దెబ్బతిన్నాయి. సమాచారం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు ఘైనేని మురళీకృష్ణ, రెవెన్యూ సిబ్బందితో వెళ్ళి ధ్వంసమైన గృహాన్ని గురువారం పరిశీలించారు. బాధితులకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

పాఠశాలలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు

పిట్టలవానిపాలెం, జూలై 18 : మండలపరిధిలోని చందోలు నీలిబంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.బుల్లెమ్మ ఉపాధ్యాయులతో కలిసి అమ్మపేరిట గురువారం మొక్కలను నాటారు. బాపట్ల సమగ్ర శిక్ష సెంటర్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. తల్లిపేరిట మొక్కలు నాటటం జరిగిందని, సంరక్షించే బాధ్యతలను విద్యార్థులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూడ్చివేసిన మురుగు కాల్వను పరిశీలించిన తహసీల్దార్

అమృతలూరు, జూలై 18 : జగనన్న కాలనీ కోసం అధికారుల అత్యుత్సాహం అని బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. తహసీల్దార్ కవిత గురువారం మూల్పూరు జగనన్న కాలనీ సందర్శించి మురుగు కాల్వ పూడ్చివేసిన ప్రదేశాన్ని పరిశీలించారు. కాగా రైతులకు సమాచారం లేకుండా ఆమె పరిశీలించడంపై వారు అసంతృప్తి వ్యక్తపరిచారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ వెంకటమురళీ

బాపట్ల రూరల్, జూలై 18 : బాపట్ల మండలం నందిరాజుతోట హైస్కూల్‌లోని మధ్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ జె.వెంకటమురళీ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తింటూ ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేదిలేదని తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త బీమా కోసమే సభ్యత్వం

● జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు



కార్యకర్తకు సభ్యత్వ కార్డును అందిస్తున్న గాదె వెంకటేశ్వరరావు

రేపల్లె, జూలై 18 : ఎన్డీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి కార్యకర్తకు అండగా ఉండటం కోసమే బీమా అని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి కార్యకర్తలకు, నాయకులకు సభ్యత్వ నమోదు కార్డును అందజేశారు. ఆయన మాట్లాడుతూ తీరప్రాంతం రహదారులన్నీ అధ్వానంగా ఉన్నాయని, మంత్రి అనగాని ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గతప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలా వెనుకంజలోఉందని,కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా కృషి చేస్తామన్నారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్, రేపల్లె మండల పార్టీ అధ్యక్షుడు రేపల్లె జానకిరామయ్య,నాయకులు దేవగిరి శంకర్, సాయి, తోట వెంకట్రావు, భూపతి బాల, భూపతి కోటి, తోట వెంకటరామారావు పాల్గొన్నారు.

● చెరుకుపల్లి, జూలై 18 : జనసేన పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త మత్తి భాస్కరరావు అన్నారు. గుళ్ళపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పిలుపుమేరకు సభ్యత్వ నమోదు చేయాలని పిలుపునిచ్చారు. జనసేన మండల ఉపాధ్యక్షుడు మొఖమాటం పృధ్వీ, రేపల్లె రూరల్ అధ్యక్షులు ఆర్.జానకి, నాయకులు కాజా నాగేశ్వరరావు, బడే శివ, సుబ్రహ్మణ్యం, మత్తి సుధాకర్, హనుమంతరావు, యార్లగడ్డ చక్రవర్తి, పి.శ్రీమన్నారాయణ, ఇక్కుర్తి సాయికృష్ణ, గూడపాటి శ్రీను, అందే సాంబశివరావు, గాదె లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

● గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్

వేమూరు, జూలై 18 : గృహ నిర్మాణ శాఖ ద్వారా ఆమోదం పొందిన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ఆ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జెవిఎస్ఆర్కేవి ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన జంపని గ్రామంలో లేఔట్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాల వివిధ దశలను గుర్తించారు. ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అందించవలసిన డబ్బులు బకాయిలను కూడా వెంటనే ఇవ్వడం జరుగుతుందని, నిధులు కొరత లేదన్నారు. మార్చిలోగా ప్రస్తుతం నడుస్తున్న స్కీం ద్వారా ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని అధికారులను పీడీ ఆదేశించారు. లేఔట్‌లో పరిశీలన అనంతరం వేమూరు రోశయ్య మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ మండల స్థాయిలో అధికారులు, సిబ్బంది గృహనిర్మాణాల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఓబి సీతారామయ్య, ఎంపీడీవో శేషగిరిరావు, ఏఈలు కె.శ్రీనివాసరావు, ఆర్.సౌమ్య రేవతి, సునీల్ ప్రేమ్చుంద్, డి.సాంబయ్య, ఉపాధి విభాగం సిబ్బంది గృహనిర్మాణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ఫ్లెక్సీని కోసిన దుండగులు

భట్టిప్రోలు, జూలై 18 : స్థానిక రైల్వేగేటు వద్ద ఏర్పాటు చేసిన టీడీపీ ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు కోసి వేశారు. బుధవారం తెల్లవారుజామున సదరు ఫ్లెక్సీని దుండగులు కోసి వేసినట్లు స్థానికులు తెలియజేశారు. సీఎం నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఉన్న ఫ్లెక్సీని కోసివేయడంతో టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఫ్లెక్సీలను ధ్వంసం చేసే సంస్కృతి మంచి పద్ధతి కాదని, అధికారాన్ని కోల్పోయిన వైసీపీ శ్రేణులే ఇలాంటి ఘటనలకు పాల్పడి ఉంటారని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఫ్లెక్సీని కోసివేసిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానిక స్టేషన్‌లో టీడీపీ శ్రేణులు ఫిర్యాదు చేశాయి.

సమాచార హక్కు చట్టంపై నేడు అవగాహన సదస్సు

కొల్లూరు, జూలై 18 : సమాచార హక్కు చట్టంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సదస్సులో ప్రజలతో పాటు మండల స్థాయి అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కోరారు.

● చెరుకుపల్లి, జూలై 18 : మండలంలోని ఆరుంబాక పంచాయతీ రైతు సేవా కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏవో టి.బాలాజీగంగాధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల, గ్రామస్థాయి అధికారులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో రైతులు, ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

తాతావారిపాలెంలో విజృంభిస్తున్న విషజ్వరాలు

● గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు

భట్టిప్రోలు, జూలై 18 : మండలంలోని సూరేపల్లి శివారు తాతావారిపాలెం గ్రామంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామంలో సగానికి పైగా ప్రజలు జ్వరాల బారినపడి వైద్య సేవలు అందుకుంటున్నారు. భట్టిప్రోలు పీహెచ్‌సీ వైద్యులు లక్ష్మీ పద్మజ, ఆరేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాతావారిపాలెంలో గురువారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించి బాధితులకు వైద్య సేవలు అందించారు. 43 మందికి పరీక్షలు నిర్వహించగా 17 మంది విషజ్వరాలు బారినపడినట్లుగా నిర్ధారించామని, ఇద్దరికి డెంగీ లక్షణాలు ఉన్నట్లుగా గుర్తించారు. గ్రామంలో 250 గృహాలను 20 మంది సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించామన్నారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడి ఆహార పదార్థాలను భుజించాలని పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరంలో టీడీపీ మండల కన్వీనర్ వాకా శేషు, వైద్య సిబ్బంది ప్రసన్నబాబు, కృష్ణయ్య, రుసుముల్లా తదితరులు పాల్గొన్నారు.



తాతావారిపాలెంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యురాలు లక్ష్మీపద్మజ

20న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చెరుకుపల్లి, జూలై 18 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ మత్తి దివాకరరత్నప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసమూర్తి గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొంటారన్నారు. సమావేశానికి ఎంపీటీసీలు గ్రామసర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

మట్టి తవ్వితే కేసులే

- ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ హెచ్చరిక
- రిజర్వ్ ఫారెస్ట్ భూమిగా బొబ్బేపల్లి గ్రావెల్ కొండ
- హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన అటవీశాఖ
- లీజు పేరుతో కొల్లగొట్టిన వైసీపీ నేతలు
- దోచుకున్నవారిపై చర్యలకు పట్టు

మార్టూరు, జూలై 18 : ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఇసుక, మద్యం, గ్రావెల్, గ్రానైట్, రేషన్ బియ్యం తదితర రంగాలలో వేలకోట్ల రూపాయలను అక్రమంగా దోచుకొని, దాచుకున్న ఆ పార్టీ నాయకుల కబంధహస్తాల నుంచి ఆయా రంగాలను టీడీపీ కూటమి ప్రభుత్వం విముక్తి కల్పిస్తోంది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశాలతో ఆక్రమణకు గురైన అటవీ భూములపై అధికారులు దృష్టిసారించారు. మార్టూరు మండలంలోని బొబ్బేపల్లి గ్రావెల్ కొండను రిజర్వ్‌ఫారెస్ట్ భూమిగా జిల్లా అటవీ శాఖాధికారులు గుర్తించినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ గురువారం విలేకరులకు తెలిపారు. ఇప్పటిదాకా ఈ గ్రావెల్ కొండపై ఎంతోమంది అక్రమ తవ్వకాలు చేపట్టి కోట్లు కొల్లగొట్టారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే అటవీ భూములను గుర్తించే పనిలో భాగంగా బొబ్బేపల్లి గ్రామంలోని సర్వే నంబరు 387-సీ11లోని కొండపై ఉన్న 357 ఎకరాలు 27 సెంట్లు భూమిని 23-10-1894న మద్రాసు ఫారెస్టు యాక్టులో రిజర్వ్ ఫారెస్ట్‌గా నమోదైన విషయం వెలుగులోకి వచ్చింది. దాంతో అటవీ శాఖాధికారులు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్, వేటపాలెం సెక్షను ఆఫీసర్ వై.జాన్సన్ రెండు రోజుల నుంచి బొబ్బేపల్లి కొండను పరిశీలించారు. ఈ కొండపై ఇక నుంచి ఎలాంటి అక్రమ తవ్వకాలు చేయకూడదని, ఇది రిజర్వ్ ఫారెస్ట్ భూమి అని హెచ్చరిస్తూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.


తవ్విన కొండను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

ఆక్రమణదారులకు బంగారుబాతు

బొబ్బేపల్లి గ్రావెల్ కొండ ఆక్రమణదారులకు బంగారుబాతుగా మారింది. జగన్‌రెడ్డి పాలనలో లీజుదారులు అనే వంకతో కొండను కొల్లగొట్టారు. మట్టిని తవ్వి లక్షలు ఆర్జించారు. కొండపై ఉన్న చర్చి, గుడి పరిసరాలను కూడా వదల్లేదు. పొలాలకు రైతులు వెళ్లే మట్టిరోడ్లను, కొండ అంచున ఉన్న పొలాలను కూడా తవ్వేసి ఎర్ర మట్టిని అమ్ముకున్నారు. సుమారు 150 ఎకరాలు కొండ ప్రాంతాన్ని తవ్వి దోచుకున్నారు. వైసీపీకి చెందిన రాజకీయనాయకులకు, కాంట్రాక్టర్లకు మండల స్థాయి రెవెన్యూ అధికారులు అండగా ఉండడంతో కొండపైన మట్టిని తోడేశారు. ఏడాది కిందట కొండ నుంచి ఎలాంటి మట్టితవ్వకాలు జరపరాదని, లీజుదారులకు వారి లైసెన్సులను రద్దు చేయాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకంగా గ్రామ సభలో తీర్మానం చేసింది. కానీ దానిని అధికారులు పట్టించుకోలేదు. వందలాది టిప్పర్లు, లారీలు ద్వారా మట్టిని తరలించేటపుడు గ్రామంలోని అంతర్గత రహదారులు కూడా దెబ్బతిన్నాయని దాంతో గ్రామం మీదుగా వాహనాలు రాకూడదని పంచాయతీ వారు అడ్డుకట్టవేశారు. అయినా అక్రమంగా గ్రావెల్‌ను కొల్లగొట్టడంతో కొండ ప్రాంతం భారీ గుంతలుగా ఏర్పడింది..


కొండ వద్ద ఫారెస్ట్ శాఖ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ

కేసులు నమోదు చేస్తాం

బొబ్బేపల్లి కొండను రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తించారు. ఈ కొండపై ఎవరైనా మట్టిని తవ్వితే అటవీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తాం. రెవెన్యూ అధికారులకు కూడా ఈ విషయాన్ని తెలియజేశాం. లీజుదారులకు తవ్వే అనుమతి లేదు.

\- రమేష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మట్టిని తవ్విన వారి నుంచి డబ్బులు వసూలు చేయాలి

ఎంతో కాలం నుంచి బొబ్బేపల్లి గ్రావెల్ కొండ నుంచి గ్రావెల్‌ను తరలించి లక్షల రూపాయలను సంపాదించారు. లీజు పొందిన చోట కాకుండా ఇతర ప్రదేశాలలో కూడా మట్టిని తవ్వి డబ్బులు సంపాదించారు. గ్రామ పంచాయతీ కి పైసా కూడా ఆదాయం రాలేదు. కొండ మట్టిని అమ్ముకున్న వారందరిపై కేసులు నమోదు చేయాలి. వారి నుంచి అటవీశాఖ అధికారులు డబ్బులు రికవరీ చేయాలి. ఈ విషయంలో కోర్టును ఆశ్రయిస్తాం.

\- తాళ్లూరి లావణ్య, సర్పంచ్ బొబ్బేపల్లి


దుకాణాన్ని ప్రారంభిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు వీరయ్య

తక్కువ ధరకే బియ్యం, పప్పు

చినగంజాం, జూలై 18 : పౌరసరఫరాల శాఖ ద్వారా పేద, మధ్యతరగతి, వర్గాల ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులు అందిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య అన్నారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్‌లో రాయితీపై బియ్యం, కందిపప్పు విక్రయించే దుకాణాన్ని గురువారం ఆయన టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. పెరిగిన నిత్యావసరాలను అదుపులోకి తెస్తామని ఇచ్చిన మాట ప్రకారం టీడీపీ కూటమి చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గీత, వీఆర్‌వో రాధిక, టీడీపీ నాయకులు టీ.జయరావు, చెరుకూరి రాఘవయ్య శ్రీనివాసరావు, బెల్లంకొండ రమేష్‌బాబు, రామసుబ్బారావు, శ్రీనివాసరావు, షేక్ జిలాని, భయ్యా సతీష్, పార్థసారిథి, ఏసునారాయణ పాల్గొన్నారు.

నేడు సమాచార హక్కు చట్టంపై సదస్సు

అద్దంకిటౌన్, జూలై 18 : అద్దంకి ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు హల్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు వ్యవసాయశాఖకు సంబంధించి సమాచార హక్కు చట్టం కమిషనర్ చావల సునీల్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు మండల స్థాయి అధికారులు, ప్రజలు అందరూ పాల్గొన వచ్చునని వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు.

యాచకుడిపైకి దూసుకెళ్లిన వాహనం

చీరాలటౌన్, జూలై 18 : దిక్కు మొక్కులేక యాచన చేసుకుని పొట్ట నింపుకుంటున్న యాచకుడి పైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటన గురువారం చీరాల రైల్వే స్టేషన్ ప్రాంగణంలో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం కంచర్ల సుబ్బారావు వృద్ధుడు. ఇతనికి నా అనేవారు లేరు. దీంతో చాలాకాలంగా యాచన చేసుకుని బతుకుతున్నాడు. ఈక్రమంలోనే యాచన చేసుకుని అన్నం కూడా యాచించి తెచ్చుకుని తింటుండగా రైల్వే కాంట్రాక్ట్ పనులు చేస్తున్న వాహనం యాచకుడి కుడి కాలుపైకి ఘోరంగా దూసుకెళ్లింది. కాలు నుజ్జునుజ్జయి రక్తపు మడుగయింది. స్థానికులు, పోలీసులు అక్కడికి చేరుకుని బాధితుడిని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అంతేకాకుండా వాహనం స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బోట్లకు లైసెన్స్ తప్పనిసరి

చినగంజాం, జూలై 18 : ప్రతి బోటు యాజమాని తమ బోటుకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకొని, లైసెన్సులు తీసుకోవాలని ఫిషరీస్ అసిస్టెంట్ ఎస్.పుల్లారావు అన్నారు. పల్లెపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని బాపయ్య నగర్ గ్రామంలో మత్స్య సాగు బడిపై గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన బోటు యాజమానులకు, మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోట్ల యాజమానులు రిజిస్ట్రేషన్, లైసెన్సు లేకుండా సముద్రంలో చేపల వేట చేయరాదని పుల్లారావు తెలిపారు. ఎమ్ఎస్ యాక్ట్-1958, ఏపీఎంఎఫ్ఆర్ యాక్ట్-1994పై, బోట్లకు రిజిస్ట్రేషన్, లైసెన్సులు ఎలా చేసుకోవాలి, వాటికి ఏమేమి పత్రాలు కావలసి ఉంటుంది అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సాగరమిత్ర జి.లావణ్య, బోట్ల యజమానులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

వలపర్ల హైస్కూల్లో నాటిన మొక్కలు


మొక్కలను నాటుతున్న వెంకటేశ్వర్లు

మార్టూరు, జూలై 18: మండలంలోని వలపర్ల జడ్పీ హైస్కూల్లో గురువారం ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ సునీల్ గౌతమ్ ఆదేశాలు మేరకు మొక్కలను నాటారు. ఎన్‌సీసీ అధికారి కేశినేని వెంకటేశ్వర్లు, చీరాల డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎం.నిర్మల ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

వినియోగదారుల సంఘ జిల్లా అధ్యక్షుడిగా కరిముల్లా

మార్టూరు, జూలై 18 : జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా మండలంలోని వలపర్ల గ్రామానికి చెందిన సయ్యద్ కరిముల్లాను నియమించారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర కన్స్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం అధ్యక్షుడు కే తిరుపాల్ తనకు నియామకపత్రం పంపినట్లు కరిముల్లా తెలిపారు.

కుష్టు నివారణకు కృషి చేయాలి


సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా వైద్యాధికారి విజయమ్మ

ఇంకొల్లు, జూలై 18 : కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్యశాఖాధికారి విజయమ్మ సిబ్బందికి సూచించారు. గురువారం ఇంకొల్లు మండల పరిధిలో ఇడుపులపాడు, వంకాయలపాడు గ్రామాలలో పలు ప్రాంతాలను పరిశీలించారు. గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి, వారి వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపడంతోపాటు వారికి అవసరమైన వైద్య సేవలను ఏఎన్ఎం, ఆశా, వైద్య సిబ్బంది అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కోటేశ్వరరావు, సూపర్‌వైజర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

100మందికి గుండె పరీక్షలు

మార్టూరు, జూలై 18 : మండల పరిధిలోని కోలలపూడి గ్రామంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ హెల్త్ ఆస్పత్రి వారు ప్రజలకు ఉచిత గుండె పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ ప్రారంభించారు. వైద్యులు 100 మందికి గుండె పరీక్షలను నిర్వహించగా, వారిలో 10 మందికి మెరుగైన పరీక్షలు నిర్వహించాలని, వారు విజయవాడకు రావాలని వైద్యులు సాయికుమార్ సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కందిమళ్ల నిర్మల, అరుణకుమారి, రాధ పళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రటరీ లక్ష్మి, అంజనీకుమారి పర్యవేక్షించారు.

సుబ్బారావు సేవలు మరువలేనివి

చినగంజాం, జూలై 18 : చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎంఎన్‌వో సుబ్బారావు అందిస్తున్న వైద్య సేవలు మురవలేనివని పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్.విజయభాస్కరరావు, పీ.సాయిశ్రీచరణ్ అన్నారు. పీహెచ్‌సీలో గ్రామస్థులు, వ్యాధిగ్రస్తులు వైద్యాధికారుల సమక్షంలో మేల్ నర్సింగ్ పమిడాల సుబ్బారావుని గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, వ్యాధిగ్రస్తులు షేక్ జిలాని, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, వీరరాఘవులు, నాగమల్లేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


సుబ్బారావును సన్మానిస్తున్న వైద్యాధికారులు


కేక్ కట్ చేస్తున్న కళాశాల ప్రతినిధులు

సెయింట్ ఆన్స్‌లో కన్వీనర్ కోటాలో 100 శాతం సీట్లు భర్తీ

వేడుకలు నిర్వహించిన కళాశాల ప్రతినిధులు

చీరాల, జూలై 18 : సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఏపీఈఏపీ సెట్-2024కు సంబంధించి కన్వీనర్ కోటాలో 100 శాతం సీట్లు భర్తీ అయినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. కన్వీనర్ కోటాలోని సీట్లన్నీ భర్తీ అయిన నేపథ్యంలో గురువారం కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ముందుగా భారీ కేక్‌పై క్రాకర్స్ వెలిగించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ, కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో కన్వీనర్ కోటాలోని నూరుశాతం సీట్లు పూర్తి కావడం వెనుక యాజమాన్యంతో పాటు, అధ్యాపకుల కృషి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహం ఉందన్నారు. 2001లో మూడు కోర్సులతో 180 సీట్లతో ఫౌండర్ చైర్మన్ వనమా వెంకటేశ్వరరావు స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు కళాశాల విజయపథంలో నడుస్తోందన్నారు. ఇప్పటి వరకు కళాశాలలో విస్తృతంగా పెరిగిన వివిధ కోర్సులు, విద్యార్థుల ఫలితాలు, ప్లేస్‌మెంట్స్ ఇలా ప్రతి అంశంలోనూ అంకిత భావంతో పనిచేస్తున్న తీరును వివరించారు. జిల్లాలో తమ కళాశాల ఫలితాలు, పురోగతిలో అధిగమించిన మైలురాళ్లను మననం చేశారు. అనంతరం విద్యార్థులు పెద్దఎత్తున బాణసంచా పేల్చి హర్షాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు సన్మానం


న్యాయవాదులను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

అద్దంకిటౌన్, జూలై 18 : అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం అద్దంకిలోని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో న్యాయవాదులను సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు పి. ఉదయభాస్కర్, షేక్ మహమ్మద్ రఫీ, కొల్లు సురేంద్రబాబు, ఏజీపీ రమేష్‌బాబు, చిన్ని మురళికృష్ణ, గృహలక్ష్మిను రోటరీ సభ్యులు సత్కరించారు. భారతదేశంలో సామాన్యుడికి కూడా న్యాయ వ్యవస్థ అందుబాటులో ఉందని, చట్టం దృష్టిలో అందరు సమానమేని, పౌరులు చట్టాలను గౌరవించి మెలగాలని న్యాయవాదులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య,సెక్రటరీ చుండూరి మురళి సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటాలు చేయాలి


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రతినిధులు

చీరాలటౌన్, జూలై 18 : దళితులు సంఘటితంగా సమస్యల పరిష్కారానికి పోరాడాలని పలువురు వక్తలు అన్నారు. గురువారం పట్టణంలోని ఓల్డ్ పీకాక్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన దళిత మహాసభ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం డా. అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఉద్యమాలలో ఉజ్జీవం పోసి గెలుపు దిశగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అలాగే నేటి యువతరం కూడా ఉద్యమ ఆశయాల సాధనకు తమవంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డా.అబ్రహం బ్లెస్సీ, మాచవరపు జూలియస్, పులిపాటి బాబురావు, దామర్ల శ్రీకృష్ణ, చుండూరి వాసు, ప్రకాష్, వాసు, మేరిగ రమేష్, రత్నం, రాజు, బాషా, యానీగ్రేస్, లావణ్య నాగేంద్ర మణి పాల్గొన్నారు.

హెల్మెట్‌తో సురక్షిత ప్రయాణం

అద్దంకి, జూలై 18 : హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ద్విచక్రవాహనచోదకులు హెల్మెట్ వినియోగించటం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తూ గురువారం సాయంత్రం అద్దంకిలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సీనియర్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి స్థానిక కోర్టు భవనాల సముదాయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగవెంకటలక్ష్మి మాట్లాడుతూ హెల్మెట్ ధరించక పోవడంవల్ల రోడ్డు ప్రమాదాలలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ద్విచక్ర వాహనచోదకులు సురక్షితంగా ఇంటికి చేరాలంటే తప్పనిసరిగా హెల్మట్ ధరించాలన్నారు. పాతబస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. మోటార్‌సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి సీత, అడిషనల్ జూనియర్ న్యాయాధికారి ప్రియదర్శిని, సీఐ కృష్ణయ్య న్యాయవాదులు, పోలీసులు, న్యాయవాదుల గుమస్తాలు, పారా లీ గల్ వలంటీర్లు, ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి

పేరాల(చీరాలటౌన్) : హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వలన ప్రాణాపాయ స్థితి నుంచి రక్షిస్తుందని న్యాయాధికారి ఎం.సుధ అన్నారు. ఉన్నత న్యాయస్థానాల పిలుపు మేరకు గురువారం కోర్టు భవన సముదాయముల నుంచి నిర్వహించిన 1కే రన్‌ను న్యాయాధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సురక్షితమైన ప్రయాణాలపై దృష్టిసారించి ముందుకు సాగాలన్నారు. అలాగే మారిన చట్టాల కారణంగా భిన్నమైన ప్రయాణాలు సాగిస్తే జరిమానాలు భారీగా విధించనున్నట్లు సూచించారు. నిర్లక్ష్యమైన డ్రైవింగ్‌లతో కుటుంబాలు వీధిన పడుతాయని చెప్పారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్కే రెహానా, సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు, మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, న్యాయవాదులు ఈశ్వరిరెడ్డి, టూటౌన్ సీఐ సోమశేఖర్, మదీన్, ఇమ్మానియేల్, తదితర న్యాయవాదులు, పోలీసులు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న న్యాయాధికారి సుధ

హెల్మెట్ ధరించడం బాధ్యత

పర్చూరు : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం బాధ్యతగా గుర్తించాలని జూనియర్ సివిల్ న్యాయాధికారి పీ.శాంతి అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం హెల్మెట్ ధరించడంపై న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కోర్టు భవనాల సముదాయం నుంచి న్యాయమూర్తి శాంతి జెండాఊపి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి అంటూ గ్రామ ప్రధాన వీధుల్లో ప్లకార్డులతో నినాదాలు చేశారు. అనంతరం బొమ్మల సెంటర్‌లో హెల్మెట్‌లను ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో పర్చూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్.రమణి, న్యాయవాదులు డి.రాఘవయ్య చౌదరి, ఓ.గోవిందరాజులు, రావి శ్రీనివాసరావు, పూరిమెట్ల జాన్‌బాబు, తులసి రాజేష్, కొమ్మాలపాటి రవి కుమార్, రుక్సానా, ఎస్సై జీవీ చౌదరి, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


నోట్ పుస్తకాలను అందజేస్తున్న సభ్యులు

రోటరీ సేవలను వినియోగించుకోవాలి

అద్దంకిటౌన్, జూలై 18 : ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందించే వసతులతోపాటు రోటరీ క్లబ్ సభ్యులు అందించే సేవలను వినియోగించుకోవాలని ఎంఈవో బూదాటి సుధాకరరావు అన్నారు. గురువారం పట్టణంలోని రాజీవ్‌కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో పాఠశాలకు బీరువ, విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. నాతాని రవీంద్రుడు సహకారంతో ఐరన్ బీరువాను అందజేశారు. తాళ్లూరి బాబూరావు మనుమడు పత్తిపాటి అభినవ్ పుట్టినరోజు సందర్భంగా నోట్‌పుస్తకాలు, పెన్నులతో పాటు స్వీట్లను పంపిణీ చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం కరి రామయ్య, రోటరీ సెక్రటరీ సీహెచ్.మురళిసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, చిన్ని మురళి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను సత్కరించారు.


రైతులతో మాట్లాడుతున్న జేసీ సుబ్బారావు

అగ్రహారం భూములకు పట్టాలు

జేసీ సుబ్బారావు

సంతమాగులూరు, జూలై 18 : మండలంలోని అగ్రహారం భూములు సాగుచేస్తున్న రైతులకు పట్టాలను పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ సుబ్బారావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అగ్రహారం రైతులతో జాయింట్ కలెక్టర్ సుబ్బారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ సంతమాగులూరు మండలంలో 1071 ఎకరాల అగ్రహారం భూములు ఉన్నాయని, వాటిలో రహదారులు పోను మిగిలిన 886 ఎకరాల భూమికి సంబంధించి మొత్తం 590 మంది రైతులకు పట్టాలు త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో బీ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

త్వరలో చేప పిల్లల పెంపకం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అద్దంకి, జూలై 18 : మండలంలోని చక్రాయపాలెం చేప పిల్లల పెంపక కేంద్రంలో త్వరలో చేప పిల్లల పెంపకం చేపట్టడం జరుగుతుందని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ సురేష్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన చేప పిల్లల పెంపకం అస్తవ్యస్థం అనే కథనానికి మత్స్యశాఖ అధికారులు స్పందించారు. భవనాసి చెరువు కు నీరు వచ్చిన వెంటనే చేప పిల్లల పెంపక కేం ద్రం లోని తొట్టెలకు నీరు నింపి చేప పిల్లల పెంపకం చేపట్టడం జరుగుతుందన్నారు. చేపి పిల్లల పెంపక కేం ద్రం ఆవరణ లో చిల్లచెట్ల ను త్వరలో తొలగించటం జరుగుతుందన్నారు.ఎపిఐయల్ఐపి పథకం ద్వారా భవనాసి చెరువు నుండి చేప పిల్లల పెంపక కేం ద్రం కు పైప్ లైన్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపటం జరిగిందన్నారు.

10వేల సభ్యత్వాల నమోదు లక్ష్యం

- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటే మన బాట
- పరిశీలకుడు ఆలా అనిల్

చీరాల, జూలై 18 : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటే మన బాటగా జనసేన పార్టీ కార్యకర్తలు, వీరమహిళలు సంయమనంతో అడుగులు వేయాలని, నియోజకవర్గంలో 10వేల సభ్యాత్వాల నమోదు లక్ష్యంగా కృషి చేయాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా ప్రోగ్రామ్ కన్వీనర్ ఆలా అనిల్ పిలుపునిచ్చారు. పార్టీ నాల్గవ విడత సభ్యత్వ నమోదు చీరాల నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన అనిల్ గురువారం వాడరేవు బస్టాండ్‌లో పార్టీ శ్రేణులతో కలసి జనసేన పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.500తో స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వ నమోదు, రెన్యువల్‌కు సంబంధించి అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు సమిష్టి కృషి అవసరమన్నారు. పార్టీలో సభ్య త్వం ఉన్న ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా అందిస్తున్న ఏకైన పార్టీ జనసేన అన్నారు. ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యంతోనే ముం దుకు సాగుతూ, పార్టీ బలోపేతంకు జనసైనికులు, వీరమహిళలు స్వయం ప్రతిపత్తితో ఆదర్శ సమాజానికి అడుగులు వేద్దామన్నారు. ఈ నెల 28వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జనసైనికులు, వీరమహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న పరిశీలకుడు ఆలా అనిల్